# మళ్లీ కరోనా భయం ..అప్రమత్తతే శరణ్యం

**బూస్టర్ డోస్‌కు వేసుకోవాలని ప్రభుత్వం సూచన**

**పిహెచ్‌సి,హెల్త్‌సెంటర్లలో అందుబాటులో వ్యాక్సిన్లు**

**హైదరాబాద్, ఏప్రిల్ 20,ప్రభాతవార్త:**

కరోనా మహమ్మారి మరోసారి చాపకింద నీరు లగా క్రమంగా విస్తరిస్తుంది. కొద్దిరోజులుగా పాజి టివ్ కేసులు నమోదువుతుండటమే నిరద్శనం. దీంతో మళ్లీ అప్రమత్తంగా ఉండాలన్న సంకేతాన్ని సూచిస్తుంది. ఇప్పటివకే దేశంలోని పలు రాష్ట్రా ల్లో వ్యాధికి సంబంధించిన కేసులు సంఖ్య పెరుగుతున్నాయి. జలుబు, తలనొప్పి, జ్వరాల తో బాధపడుతున్న వారు నిత్యం ఆసుపత్రుల బాట పడుతున్నారు. కొవిడ్ లక్షణాలున్న వారికి పరీక్షలు చేస్తున్నారు. ప్రభుత్వం బూస్టర్ డోస్ టీకాల కార్యక్రమాన్ని మళ్లీ ప్రారంభిసున్నట్లు ప్రకటించిన నేపథ్యంలో ..వైద్యఆరోగ్యశాఖ అధి కారులు ఆదిశగా చర్యలుకు ఉపక్రమించారు.

కరోనా నుంచి రక్షణ కోసం కేంద్రప్రభుత్వం 2021 జనవరి 16వ తేదీ నుంచి దేశవ్యాప్తంగా వ్యాక్సినేషన్ కార్యక్రమం మొదలు పెట్టింది. మొదట హెల్త్‌కేర్, ఫ్రంట్‌లైన్ వర్కర్లు, వృద్దులకు తర్వాత క్రమక్రమంగా 13ఏళ్లు పైబడిన వారికి టీకాలు ఇచ్చారు. అప్పట్లో వ్యాధి అధికంగా వ్యాప్తి చెందడటంతో చాలామంది ముందుకొచ్చి టీకాలు వేయించుకున్నారు. తరువాత వైరస్ తగ్గుముఖం పట్టడం, ప్రభావం తగ్గడంతో వ్యాక్సిన్లు వేసుకునేందుకు ఆసక్తి చూపలేదు. మొదటి, రెండో డోస్ తీసకున్న వారి సంఖ్య అధికంగానే ఉన్నా.. మూడో డోస్ (బూస్టర్) మాత్రం ఇంకా చాలమంది ముందుకు రాలేదు. మళ్లీ ప్రస్తుతం కేసులు పెరుగుతున్న దృష్ట్యా.. ప్రభుత్వం బూస్టర్ డోస్ ఇవ్వనున్నట్లు ప్రకటించింది. బుధవారం నుంచే వ్యాక్సిన్ వేస్తున్నామని ప్రభుత్వం చెప్పినప్పటికీ నిల్వలు ఆసుపత్రులకు రావడంలో జాప్యం జరగడంతో గురువారం నుంచి వ్యాక్సిన్లు వేస్తున్నారు. ఈనేపథ్యంలో ఆరోగ్యకేంద్రాల పరిధిలో ఉన్న బస్తీల్లో అశావర్కర్లు, వైద్య సిబ్బంది, వైద్యులు బూస్టర్‌డోస్‌లతో సిద్దంగా ఉన్నారు.

# మెట్రో స్టేషన్లు కిటకిట

**మెట్రో రైళ్లకు పోటెత్తిన ప్రయాణికులు**

**హైదరాబాద్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త**

హైదరాబాద్ మెట్రో రికార్డు బ్రేక్ చేసింది. మెట్రో రైళ్లకు ప్రయాణికులు పోటెత్తారు.ఎండల తీవ్రత పెరగడంతో మెట్రోకు నగరవాసులు క్యూ కడుతున్నారు. ఆ రద్దీని చూస్తుంటే ముంబై మెట్రోను తలపిస్తోంది.ఈ క్రమంలో గురువారం నగరంలోని అన్ని మెట్రో స్టేషన్లలో రద్దీ ఏర్ప డింది. నాగోలు టూ రాయదుర్గం రూట్ అయితే రైల్లో ఎక్కేందుకు ఇబ్బంది పడ్డారు ప్రయాణి కులు. నాగోల్ స్టేషన్ అయితే పూర్తిగా నిండి పోయింది. ప్రయాణికులతో అమీర్‌పేట్ మెట్రో స్టేషన్ కిక్కిరిసిపోయింది. ఇసుకేస్తే రాలనంత జనం కనిపించారు. మెట్రో స్టేషన్లు ఫుల్ అయ్యి, మెట్లపై వరకు ప్రయాణికులు నిల్చున్నారు. గత వారం రోజులుగా రోజుకు నాలుగున్నర లక్షల మందికి పైగా మెట్రోలో ప్రయాణం చేస్తున్నారు. కరోనా సమయంలో పీక్‌లో రోజూ వారీ ప్రయా ణికుల సంఖ్య మూడు లక్షలు దాటింది. మళ్లీ ఇప్పుడు అది నాలుగున్నరలక్షలకు రీచ్ అయినట్లు లెక్కలు చెబుతున్నారు. ఎండాకలం..ప్రస్తుతం ఐదు లక్షల మంది వరకు రోజువారీగా మెట్రో ప్రయాణిస్తున్నట్లు అంచనా వేస్తున్నారు. కెపాసి టీకి మించి మెట్రోలో ప్రమాదకరంగా ప్రయాణం చేస్తున్నారు. మెట్రో సర్వీసుల సంఖ్య పెంచా లంటూ ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు. నిజానికి మెట్రో వచ్చిన తొలినాళ్లలో తీవ్ర నష్టా లను చవిచూసింది. అప్పట్లో ప్రయాణ ఖర్చులు చాలా భారంగా అనిపించేవి. దీంతో సామాన్యు లెవరూ మెట్రో జోలికి వెళ్లేవారు కాదు. పైగా అన్ని ప్రాంతాలకూ రవాణా సౌకర్యం లేకోవడం కూడా పెద్ద మైనస్ అనే చెప్పాలి.

ఉదయం సమయంలో ప్రతి ఐదు నిమిషాలకు ఒక రైలు నడుస్తోంది. నాగోలు, అమీర్‌పేట రైల్వే స్టేషన్లలో పరిస్థితి చూస్తే నిమిషానికి ఒక రైలు నడిపినా ప్రయాణికులు సంఖ్య తగ్గేలా లేదు. ఎండాకాలం ప్రారంభం అయినప్పటి నుంచి సర్వీసుల సంఖ్య పెంచింది మెట్రో. అయినా రద్దీ కొనసాగుతూనే ఉంది. ముఖ్యంగా నాలోల్, ఎల్బీ నగర్, దిల్‌సుఖ్‌నగర్, కూకట్‌పల్లి తదితర ప్రాం తాల నుంచి ఉద్యోగ, వ్యాపారాల కోసం దూర ప్రాంతాలకు వెళ్లేవారు..ఎండాకాలం కావడంతో చల్లగా మెట్రో వైపు మొగ్గుచూపుతున్నారు. దీంతో రద్దీ అనూహ్యంగా పెరిగిపోయింది.

కొమురవెల్లిలో రైల్వే స్టేషన్ ఏర్పాటు చేయాలని బండిసంజయ్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న బిజెపి నాయకులు

## కొమరవెల్లిలో రైల్వేస్టేషన్‌ను ఏర్పాటు చేయాలి

**తార్నాక, ఏప్రిల్ 20 ప్రభాతవార్త:** సిద్దిపేట్ జిల్లా కొమురవెల్లిలో రైల్వే స్టేషన్ ఏర్పాటు చేయాలని ఎంపి, బీజేపీ అధ్యక్షులు బండి సంజయ్‌కు బిజేపి నాయకులు వినతిపత్రాన్ని అందజేశారు. బిజేపి నాయకులు, స్థానికులు కలిసి రైల్వే శాఖ మంత్రి అశ్వినివైష్ణవ్‌కు రాసిన వినతిపత్రాన్ని వారు బండిసంజయ్‌కు అందజేసి మంత్రి ద్వార స్టేషన్‌ను ఏర్పాటు చేయాలని ఎంపీని కోరారు. ఎంతో ఆధ్యాత్మిక కేంద్రం అయిన కొముర వెల్లి మల్లన్న ఆలయం వద్ద రైల్వే స్టేషన్ ఏర్పాటు చేస్తే అందరికి సౌకర్యంగా ఉంటుందని వారు వినతిపత్రంలో కోరారు. భక్తుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకొని స్టేషన్ ఏర్పాటు ఆవస్యకత గురించి ఎంపికి వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉడుత మల్లేశం, బిజేపి కార్యవర్గ సభ్యులు ఓబీసీ మోర్చ నీలం శ్రీనివాస్ ముదిరాజ్‌తో పాటు పలువురు వినతిపత్రం అందజేసిన వారిలో ఉన్నారు.

## షాదీముబారక్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే కాలేరు

**హైదరాబాద్, ఏప్రిల్ 20,ప్రభాతవార్త:** అంబర్‌పేట్ నియోజకవర్గానికి చెందిన 32మంది మైనార్టీలకు ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ షాదీముబారక్ చెక్కులు అందజేశారు. గురువారం హిమాయత్‌నగర్ తహసీల్దార్ కార్యాలయంలో వారికి చెక్కులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో అనేక సంక్షేమ కార్యక్రమాలను సిఎం కెసిఆర్ ప్రవేశపెడుతున్నారని అన్నారు.

ఫొటోరైటప్: చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలలో టీడీపీ నేతలు అరవింద్‌కుమార్‌గౌడ్, సాయిబాబా తదితరులు

## హైదరాబాద్‌ను అభివృద్ధి చేసిన ఘనత చంద్రబాబు నాయుడిదే

**టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు అరవింద్ కుమార్ గౌడ్**

**ధర్నాచౌక్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:** ఐటీ రంగాన్ని, హైదరాబాద్‌ను అభి వృద్ధి చేసిన ఘనత చంద్రబాబునాయుడిదేనని టీడీపీ పోలిట్‌బ్యూరో సభ్యులు, గ్రేటర్ హైదరాబాద్ ఇన్‌చార్జి అరవిందర్‌కుమార్‌గౌడ్ అన్నారు. గురువారం చంద్రబాబునాయుడి జన్మదిన సందర్భంగా లోయర్‌ట్యాంక్‌బండ్‌లోని తెలుగు దేశం కార్యాలయంలో కేక్ కటిచేసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా అరవిందర్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ ఎన్టీఆర్ సిద్ధాంతాలను, ఆశయాలను చంద్ర బాబునాయుడు కొనసాగిస్తూ విద్య, వైద్య, రవాణా, వ్యవసాయం, సంక్షేమ రంగాలలో ఎన్నో కార్యక్రమాలను చంద్రబాబునాయుడు అమలుచేశారని గుర్తు చేశారు. పారిశ్రామికీకరణకు బ్రాండ్ అంబాసిడర్‌గా చంద్రబాబు దేశవిదేశాల నుండి పెట్టుబడులు రాబట్టి లక్షలాది యువతకు ఉపాధి కల్పించారని, విద్యను ఒక యజ్ఞంలా నిర్వహించారని కొనియాడారు. జాతీయస్థాయిలో యునైటెడ్ ఫ్రంట్‌లను ఏర్పాటుచేసి, అనేక కీలక సూచనలు కేంద్రప్రభుత్వానికి ఇచ్చి బహు ముఖ ప్రజ్ఞాశాలిగా కీర్తి గడించారని కొనియాడారు. చంద్రబాబునాయుడు చేసిన అభివృద్ధిని కార్యకర్తలు ప్రజలకు వివరించి, తెలుగుదేశంకు పట్టం కట్టే విధంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల కిషోర్, ప్రధానకార్యదర్శి బాలరాజ్‌గౌడ్, నిర్వాహక కార్యదర్శి పెద్దోజు రవీంద్రా చారి, అన్నపూర్ణ, భాస్కర్, పరశురాం, కట్టరాములు, ఏ.ఎస్.రావు, పుష్పాల బాలకృష్ణ, నారాయణ, కిరణ్, భానుప్రకాష్, కే.డి.దినేష్, ప్రశాంత్‌యాదవ్, భవాని, శ్రీనివాస్, భిక్షపతిచారి, సాయి, అశోక్, రాహుల్ యాదవ్, మధుసూదన్, శశిరేక, వంశీకృష్ణ, శైలేష్, రవిగౌడ్, శ్రీకాంత్ పాల్గొన్నారు

## జూలో జంతువులకు చల్లదనం

జూలో వన్య ప్రాణులకు చల్లదనానికి పై నుంచి నీళ్లను ఏర్పాటు చేశారు

రంజాన్ సందర్భంగా చార్మినార్ వద్ద రాత్రి దవాఖానాలలో కొనుగోలు చేస్తున్న దృశ్యం

## అంబర్‌పేట్‌లో అభివృద్ధిపై చర్చకు సిద్ధం

**మంత్రి తలసాని వ్యాఖ్యలపై బిజెపి జిల్లా అధ్యక్షులు గౌతమ్‌రావు ధ్వజం**

**హైదరాబాద్, ఏప్రిల్ 20,ప్రభాతవార్త:** అంబర్‌పేట్ నియోజవకర్గంలో కేంద్రప్రభుత్వం ద్వారా జరుగుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ కార్య క్రమాలు అడ్డుకుంటూ కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని విమర్శించడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని ..అంబర్‌పేట్ నియోజకవర్గంలో కిషన్‌రెడ్డి హయాంలో గత 15ఏళ్లలో జరిగిన అభివృద్ధి, ఈనాలుగేళ్లలో జరిగిన అభివృద్ధిపై చర్చకు సిద్ధమని బిజెపి హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్య క్షులు ఎన్.గౌతమ్‌రావు తెలిపారు. ఈమేరకు గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ తనశాఖను గాలికి వదిలేసి నిత్యం కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిపై విమర్శలు చేయడం దౌర్భాగ్యం అన్నారు. మజ్లిస్ పార్టీతో పొత్తుపెట్టుకుని మత రాజకీయాలు చేసే మీరు బిజెపి గురించి మాట్లాడటం సిగ్గుచేటన్నారు. అంబర్‌పేట్‌లో బిఆర్ఎస్ గెలిచిన తర్వాత చేస్తున్న మతరాజకీయాల గురించి ఇక్కడి ప్రజలకు తెలుసని అంబర్‌పేట్ ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులపై కిషన్‌రెడ్డి పై మంత్రి కెటిఆర్ విమర్శలు చేసి బొక్కబోర్లా పడి తప్పు తెలుసుకు న్నారని అర్థరహిత, అనుచిత విమర్శలు చేసి ప్రజల్లో పలుచన కావొద్దని మంత్రి తలసాని శ్రీనివాస్‌కు హితవు పలికారు. బిఆర్ఎస్ ప్రభుత్వంపై నిరుద్యోగులు, యువతలో తీవ్ర ప్రజావ్యతిరేకత ఉందని ప్రజా వైఫల్యా లపై ప్రజల దృష్టి మరల్చేందుకు కిషన్‌రెడ్డి, బిజెపి నేతలపై విమర్శలు చేస్తున్నారన్నారు. బిఆర్ఎస్ నేతలు విమర్శలు మానుకుని శంకుస్థాపనలు చేసిన పనులను పూర్తిచేసేందుకు దృష్టిపెట్టాలని గౌతమ్‌రావు సూచించారు.

తెలంగాణ స్టేట్ డిజాష్టర్ రెస్పాన్స్ అండ్ ఫైర్ సర్వీస్ డిపార్ట్‌మెంట్ హైదరాబాద్ ఆధ్వర్యంలో తాజ్‌కృష్ణా హోటల్ వద్ద ఫైర్ సేఫ్టీ వర్క్‌షాప్ నిర్వహించింది.

## నగరంలో బెట్టింగ్ గ్యాంగ్స్..

### కోట్లకు కోట్లు టర్నోవర్

**హైదరాబాద్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్) మ్యాచ్‌లపై జోరుగా బెట్టింగ్ కొనసాగుతుంది. టాస్ దగ్గర నుంచి ఏ బంతికి ఏం జరుగుతుంది అనే దానిపై బెట్టింగ్ కడుతున్నారు. దీంతో బెట్టింగ్ రాయుళ్లను తరిమి కొట్టేందుకు పోలీసులు పక్కా ప్లాన్‌తో దాడులు చేసి పట్టుకుంటున్నా..బెట్టింగ్ రాయుళ్లలో మాత్రం భయం కనపడటం లేదు. పేట్ బహీరాబాద్ పోలీస్‌స్టేషన్ సమీపంలో ఐపిఎల్ క్రికెట్ బెట్టింగ్ ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. ఈ దాడుల్లో 12 మందిని అరెస్టు చేయగా ఐదుగురు పరారీలో ఉన్నారు. నిందితుల నుంచి 50 లక్షల రూపాయల నగదు, బ్యాంకు ఖాతాల్లో 3 లక్షల 29వేలు. స్మార్ట్ ఫోన్స్ 20, 8 ల్యాప్‌టాప్‌లు, 43 కీ ప్యాడ్ ఫోన్స్, 4 టీవీలు ఎలక్ట్రానిక్ పరికరాలను స్వాధీనం చేసుకున్నారు. మొత్తం కోటి 41 లక్షల 52వేలు రూపాయలను స్వాధీనం చేసుకున్నట్లు డిసిపి వెల్లడించారు.

## ఎయిర్‌పోర్టు మెట్రోకు ఇంజనీరింగ్ కన్సల్టెంట్‌ల ఎంపిక

**హైదరాబాద్, ఏప్రిల్ 20,ప్రభాతవార్త:** ఎయిర్‌పోర్టు మెట్రోకు జనరల్ ఇంజ నీరింగ్ కన్సల్టెంట్‌గా,సైస్ట్రా,రిటెస్,డిబి ఇంజనీరింగ్ సంస్థల కన్సా రియ్యంను ఎంపిక చేసినట్లు హెచ్‌ఏఎమ్‌ఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఈకన్సార్షియంలో మూడు సంస్థలు ప్రజా రవాణా రంగంలో ముఖ్యంగా మెట్రోరైళ్ల నిర్వాహణలో విశేషఅనుభవం గల సంస్థ లుగా ప్రఖ్యాతిగాంచినవని తెలిపారు. జనరల్ కన్సల్టెంట్ కోసం మొత్తం ఐదు అంతర్జాతీయ కన్సార్టి యాలు పోటీపడగా సైస్ట్రా నేతృత్వంలోని కన్సార్టియం విజేతగా నిలిచింది. మెట్రో రైల్వేలోని పలు విబాగాల్లో నిష్ణాతులైన 18మంది ఇంజనీరింగ్ నిపుణులను అలాగే క్షేత్రస్థాయిలో మరో 70మంది సీనియర్ ఇంజనీర్లు, తదితర సిబ్బందిని హైదరాబాద్ ఎయిర్‌పోర్టు మెట్రో నిర్మాణంలో ఈకన్సార్టియం సమకూర్చుతుంది.

## పెట్టికేసుల్లో 10 మందికి జైలు శిక్ష

**తార్నాక, ఏప్రిల్ 20 ప్రభాతవార్త:** లాలాగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆయా ప్రాంతాల్లో పెట్టెకేసులు నమోదు అయిన 10 మందికి సికింద్రాబాద్ 11ఎంఎం కోర్టు జైలు శిక్ష విధించింది. ఇన్స్‌పెక్టర్ మధులత కథనం ప్రకారం.. అనుమానాస్పదంగా సంచరించిన ఏడుగురిపై పెట్టికేసులు, మరో ఇద్దరిపై ఈవ్‌టీజింగ్, న్యూసెన్స్ చేసిన వారిపై కోర్టు జైలు శిక్ష విధించింది.స్టీఫెన్‌కు,సయ్యద్ సుమేర్‌అశ్రఫేలకు 30 రోజులు,బొజ్జ హరినాద్‌కు 7రోజులు, ఈ.మహేష్ 10 రోజులు, బిలాల్ తౌఫి 15 రోజులు, దేరంగుల స్వామి 10, ఎస్.వెంకటేష్ 7, గట్టిపల్లి వెంకటేష్‌కు 15, ఒత్తోలు జయలక్ష్మికి 8 రోజులు జైలు శిక్షవిధించింది.

మెల్‌కోటే పార్కులో లాఫింగ్ క్లబ్ ఆధ్వర్యంలో తృణధాన్యాలతో వినాయకుడి అలంకార పోటీలలో పాల్గొన్న సభ్యులు, వాకర్స్ అధ్యక్షుడు భూషణ్ సుమ్మషా తదితరులు

వీరేంద్రకుమార్‌కు వినతిపత్రం ఇస్తున్న ఆర్.కృష్ణయ్య, గుజ్జకృష్ణ తదితరులు

## బిసిలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలి

**హైదరాబాద్, ఏప్రిల్ 20,ప్రభాతవార్త:** కేంద్రప్రభుత్వం బిసిల సంక్షేమానికి రెండులక్షల కోట్లు బడ్జెట్ కేటాయించి ఆర్థిక ,విద్యా, ఉద్యోగ, శిక్షణ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి.ఆర్. కృష్ణయ్య కేంద్ర సామాజిక న్యాయ సాధికారతశాఖ మంత్రి వీరేంద్ర కుమార్‌ను కోరారు. ఈమేరకు గురువారం హైదరాబాద్‌కు మంత్రి వచ్చిన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం దేశంలోని 75కోట్లమంది బిసిలకు 1400కోట్లు కేటాంచి 56శాతం జనాభాను అవమానించరాని అన్నారు. 1400కోట్లు బడ్జెట్ బిసిలకు ఏమూలకు సరిపోతుందని ఆయన ప్రశ్నించారు. రాజ్యాంగ బద్దమైన మండల్ కమిషన్ బిసిల అభివృద్ధికి 40 సిఫార్సులు చేస్తే అందులో ఆర్థికాభివృద్ధికి 16 సిఫార్సులు చేశారన్నారు. కానీ ఇంతవరకు ఒక్క సిఫార్సు కూడా అమలు చేయలేదని పేర్కొన్నారు. కేంద్రప్రభుత్వం బిసిలకు విద్యా ఉద్యోగ రంగాల్లో 27శాతం రిజర్వేషన్లను పెట్టారని వీటికి అనుబంధంగా ఆర్థికపరమైన రాయితీలు, స్కాలర్‌షిప్‌లు, ఫీజు మంజూరు, గురుకుల పాఠశాలలు, నవోదయ పాఠశాలల మంజూరుకు బడ్జెట్ కేటాయించడం లేదని ప్రత్యేక హాస్టళ్ల విద్యాసంస్థలు లేకపోతే బిసిలకు ఎలా చదువుకుంటారని కృష్ణయ్య ప్రశ్నించారు. కావున మంత్రి చొరవ తీసుకుని బిసిడిమాండ్లు నెరవేరే విధంగా కృషి చేయాలని కోరారు.ఈకార్యక్రమంలో జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, భూపేష్‌సాగర్, మల్లేష్‌యాదవ్ పాల్గొన్నారు.

## రసరమ్యం జనరంజకం

### ధీత్యారెడ్డి కూచిపూడి రంగప్రవేశం

**రవీంద్రభారతి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :** ప్రముఖ శ్రీ శారదా నృత్యనికేతన్ సంస్థ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలోని ప్రధాన మందిరంలో ప్రఖ్యాత నాట్యగురువు శైలజా ప్రసాద్ శిష్యురాలు ధీత్యారెడ్డి వివిధ అంశాలతో కూచిపూడి నృత్యప్రదర్శన రసరమ్యం, జనరంజకంగా ప్రదర్శించనున్నట్లు నిర్వాహకులు మీడియాకు తెలిపారు. 21 శుక్రవారం రాత్రి 6.30గంటలకు రంగప్రవేశం చేయనున్న ధీత్యారెడ్డి గురువు వద్ద సంపూర్ణ శిక్షణ, కూచిపూడి నృత్య మెళకువలు అభ్యసించి తొలి ప్రదర్శనతోనే ఆహుతులను రంజింపజేయనుంది. ఈ సందర్భంగా జరిగే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి, గౌరవ అతిథులుగా వ్యక్తిత్వ వికాస నిపుణుడు బి.వి.పట్టాభిరామ్, డా. పార్వతి వర్ధని, డా. ఇంద్ల రామసుబ్బారెడ్డి, ధీత్యారెడ్డి తల్లిదండ్రులు రవికాంత్‌రెడ్డి, సునీత, నాట్యగురువు శైలజా ప్రసాద్‌లు హాజరు కానున్నట్లు, అధికసంఖ్యలో కళాప్రియులు విచ్చేసి ధీత్యారెడ్డి కూచిపూడి నృత్యప్రదర్శనను తిలకించి శుభాశీస్సులందించి ప్రోత్సహించాలని కోరారు.

# దళిత యువకుడిని హత్యచేసినవారిని అరెస్టు చేయాలి

**సైఫాబాద్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త:**

దళిత యువకుడిని అకారణంగా హత్య చేసిన అగ్రవర్ణాల యువకులపై తక్షణమే ఎస్సీ,ఎస్టీ కేసు నమోదు చేయాలని, యువకుడి మృతదేహానికి రీ పోస్టుమార్టం చేయించాలని, యువకుడి కుటుం బానికి న్యాయం చేయాలని మాల మహానాడు జాతీయ కమిటి కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. హత్య విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీసులను తక్షణమే సప్పెండ్ చేయాలని మాల మహానాడు ఎపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు యువకుడి తల్లిదండ్రులు, మాల మహానాడు నాయకులు హైదరాబాద్‌లోని కవాడి గూడలోగల జాతీయ ఎస్సీ కమిషన్ డైరెక్టర్‌ను కలిసి వినతి పత్రాన్ని సమర్పించింది. ఈ సంద ర్భంగా మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య మాట్లాడుతూ ఎపిలోని ఏలూరు జిల్లా దెందులూరు నియోజవర్గం కోకురాయలంక గ్రామంలో దళిత యువకుడు ఉచ్చుల విజయ్ భాస్కర్ ఇంటికి గత ఫిబ్రవరి 28వ తేదీన అగ్ర వర్ణాలకు చెందిన రత్నాల సాయి అనే వ్యక్తి వచ్చి గ్రామంలోని యువకులంతా చెరువు వద్ద విందు చేసుకుంటున్నామని చెప్పి అతన్ని కూడా రమ్మని మోటారు వాహనంపై ఎక్కించుకుని తీసుకు వెళ్లడం జరిగిందన్నారు. మరుసటి రోజు ఏలారు రూరల్ పోలీసులు యువకుడి కుటుంబ సభ్యు లకు ఫోన్ చేసి విజయభాస్కర్ రోడ్డు ప్రమాదానికి గురైనారని తెలిజేయడంతో కుటుంబ సభ్యులు యాక్సిడెంట్ జరిగిన ప్రదేశానికి వెళ్ళిచూడగా

## మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య

జాతీయ ఎస్సీ కమిషన్ డైరెక్టర్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న జి.చెన్నయ్య

విజయ్‌భాస్కర్ తీవ్రమైన గాయాలతో మృతిచెంది ఉన్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇది రోడ్డు ప్రమాదం కాదు, రత్నాల సాయి, అతని స్నేహితులు హత్యచేశారని కుటుంబ సభ్యులు పోలీసులకు ఎన్నిసార్లు చెప్పిన పట్టించుకోలేదని, చివరికి డిఎస్పీ, జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని ఆయన ఆరోపించారు. దళిత యువకుడి హత్యవిషయంలో న్యాయ విచారణ జరిపించి, హత్యకు కారణమైన అగ్రవర్ణాల వారిని తక్షణమే అరెస్టు చేయాలని, యువకుడి కుంటుం బానికి 20 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వం ఉద్యోగం కల్పించాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీసులను సప్పెండ్ చేయాలని జి.చెన్నయ్య డైరెక్టర్ ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. డైరెక్టర్‌ను కలిసినవారిలో విజయ్‌భాస్కర్ తల్లి దండ్రులు ఉచ్చుల మహాకాళి, ఉచ్చుల రుతమ్మ, మాల మహానాడు నాయకుడు సీకిరా విజయ బాబు, ఎపి దళిత నాయకులు ఏసుబాబు, బెంజి మేన్, ఎపి మాలమహానాడు కార్యదర్శి కె.రాజా రావు, మానవ హక్కుల పరిరక్షణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కె.మురళీకృష్ణ పాల్గొన్నారు.

# కోటి దాటిన హైదరాబాద్ జనాభా..

## అత్యధిక జనాభా కలిగిన నగరాల్లో ఆరోస్థానం

**హైదరాబాద్, ఏప్రిల్ 20,ప్రభాతవార్త:**

భాగ్యనగరం అన్ని మతాలకు ఆతిథ్యం ఇచ్చే నగరం..ఇక్కడ దేశంలోని వివిధ ప్రాంతాల వారు జీవిస్తుంటారు. అందుకే హైదరాబాద్‌ను మినీ ఇండియా అంటారు. ఈనేపథ్యంలో హైదరాబాద్ జనాభా 1.05 కోట్లకు చేరిందని ఐక్యరాజ్యసమితి జనాభా విభాగం ప్రకటించింది. ఈఏడాది చివరి నాటికి 1.08కోట్లకు చేరుతుందని పేర్కొంది. భారతదేశంలో అత్యధిక జనాభా కలిగిన మొదటి 10నగరాల్లో హైదరాబాద్ చోటు దక్కించుకుంది. దేశంలో అత్యధిక జనాభా కలిగిన నగరాల్లో హైదరాబాద్ 6వ స్థానంలో నిలవగా ప్రపంచంలో 34వ స్థానంలో నిలిచింది. పట్టనీకరణ పెరగడం తో తెలంగాణ జనాభాలో మూడోవంతు హైదరా బాద్‌లోనే నివసిస్తున్నారు. కాగా 1950లో హైద రాబాద్ జనాభా 10లక్షలు. ఆతర్వాత 1975 నాటికి 20లక్షలకు పైగా జనాభా ఉంది. 1990 లో 40లక్షలకు పైగా చేరింది. 2010 నాటికి హైదరాబాద్ జనాభా 80లక్షలకు పెరిగింది. గతంలో ఒకప్పుడు హైదరాబాద్ అంటే ఎంసిహెచ్ పరిధిలోని 170 చదరపు కిలోమీటర్ల పరిధి మాత్రమే. జిహెచ్‌ఎంసి ఏర్పాటుతో 650 చద రపు కిలోమీటర్ల పరిధికి విస్తరించింది. అవుటర్ రింగ్‌రోడ్ వరకు పరిగణలోకి తీసుకుంటే 1000 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం అవుతుంది. ప్రతి ఏడాది 5లక్షల మంది ఉద్యోగ, ఉపాధి కోసం హైదరాబాద్‌కు వలస వస్తున్నారు. 1591లో హైదరాబాద్‌ను మహ్మద్ కులీకుతుబ్‌షా నిర్మించారు. 1956 నుంచి 2014వరకు ఉమ్మడి ఏపీ రాజధానిగా 2014 నుంచి తెలంగాణ రాజ ధానిగా హైదరాబాద్ కొనసాగుతుంది. ప్రస్తుతం హైదరాబాద్ జనాభాలో 64.93శాతం హిందు వులు, 30.13శాతం ముస్లింలు, 2.75శాతం క్రైస్తవులు, 2.19శాతం ఇతర మతాలకు చెందిన వారు ఉన్నారు. కోటికి పైగా ఉన్న హైదరాబాద్ జనాభాలో 14ఏళ్లలోపు పిల్లలు 25శాతం వరకు ఉన్నారు. 60శాతం పైగా జనాభా 15 నుంచి 64ఏళ్ల మధ్యవారు ఉన్నారు.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన డిఆర్‌డిఓ

**ధారుర్ ఏప్రిల్20,ప్రభాతవార్త :**
మండలంలోని నాగసముద్రం గ్రామంలో మహత్మా గాంధీ జాయతీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను డిఆర్డిఎ ,పిడి కృష్ణన్ పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...ఉపాధి కూలీల సంఖ్య పెరిగే విధంగా చర్యలు తీసుకుంటూ,సరైన కొల తలతో పనులు చేయాలని ,ఎండదెబ్బ తగలకుండా తగు చర్య లు తీసుకోవాలని ఉపాధి హామీ కూలీలకు సూచించారు.ఈ కా ర్యక్రమంలో ఏపిఓ సురేష్,మండల ఉపాధి హామీ పథకం ఈసి రమేష్,పంచాయతీ కార్యదర్శి వినోద్ కుమార్ ,టెక్నికల్ అసి స్టెంట్ మోహన్ నాయుడు,ఉపాధి కూలీలు,పాల్గొన్నారు.

## కలప అక్రమ రవాణా..లారీ సీజ్

**ధారుర్ ఏప్రిల్20,ప్రభాతవార్త :**
అక్రమంగా కలపను తరలిస్తున్న లారీని పోలీసులు సీజ్ చేశారు. ఎలాంటి అనుమతులు లేకుండా తరలిస్తున్న కలప లారీని (ఎపి 12 యు8445) పోలీసులు ధారుర్ మండలంలోని అంపల్లి చౌరస్తా వద్ద పట్టుకున్నారు.ఎస్ఐ సంతోష్ కుమార్ లారీ డ్రైవ ర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నాడు.

## సిఎంఆర్ రైసు నిర్ణీత గడువులోపు డెలివరీ అయ్యేలా చర్యలు తీసుకోవాలి

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**
సిఎంఆర్ రైసును నిర్ణీత గడువులోపు డెలివరీ అయ్యేలా చర్యలు తీసుకోవాలని అదనపు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ,రైస్ మిల్లర్లకు సూచించారు.గురువారం కలెక్టరేట్‌లోని సమావేశ మం దిరంలో రైస్ మిల్లర్‌తో అదనపు కలెక్టర్ సమావేశం నిర్వహించా రు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...యాసంగి ఖరీఫ్ సీజనల్ సంబంధించిన బియ్యాన్ని పౌరసరఫరాల శాఖకు, ఎఫ్‌సిఐకి సంబంధించి నిర్ణీత సమయంలోపు చేరవేసేలా చర్య లు తీసుకోవాలన్నారు.ధాన్యం సేకరణకు రైస్ మిల్లర్ల వద్ద గన్ని బ్యాగులు కొరత ఉందని అదేవిధంగా ఎఫ్‌సిఐకి చేరాల్సిన బి య్యం విషయంలో మినహాయింపుపై అదనపు కలెక్టర్ తీసుకు రాగా ఉన్నత అధికారుల తీసుకెళ్లి తమ సమస్యలను పరిష్కరిం చేందుకు కృషి చేస్తానని ఆయన అన్నారు.సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి రాజేశ్వర్,జిల్లా పౌర సరఫరాల మేనేజ ర్ విమల,జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షుడు బాలేశ్వర్ గుప్తాతో పాటు రైస్ మిల్లర్ల యాజమాన్యాలు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ సిఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు

**కొడంగల్,ఏప్రిల్ 20ప్రభాతవార్త**
మాజీ ముఖ్యమంత్రి టీడీపీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబునా యుడు 73వ జన్మదిన వేడుకలను కొడంగల్‌లో టీడీపీ నాయకు లు ఘనంగా నిర్వహించారు.గురువారం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో టీడీపీ జిల్లా కార్యదర్శి తలారిశేఖర్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు కేక్ కటచేసి పండ్లు,స్వీట్లు పంచిపెట్టారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతు చంద్రబాబు అమలు చేసిన సంక్షేమ పథకాలు పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపో తాయన్నారు.కార్యక్రమంలో టీడీపీ నాయకులు డికె.రాములు, ఆశప్ప, శాంత్‌కుమార్, బిచ్చప్ప, అచ్చుతారెడ్డి, నయ్యూంభాయ్, చం ద్రమౌళి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## బషీరాబాద్ మండల ఆర్ఐని సస్పెండ్ చేసిన కలెక్టర్

**తాండూరు, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:**
వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గంలోని బషీరాబాద్ మండల ఆర్ఐ భాగ్యలక్ష్మిని జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి సస్పెం డ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముభా కర్ చెక్కుల పంపిణీలో ఆర్ఐ భాగ్యలక్ష్మి లంచాలు డిమాండ్ చేస్తున్నట్లు వచ్చిన ఆరోపణలపై స్పందించిన జిల్లా కలెక్టర్ గురు వారం అమెను సస్పెండ్ చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేశారు.

## గొర్రెల యూనిట్ కోసం దరఖాస్తు చేసుకొండి

గొర్రెల యూనిట్‌పై అవగాహన కల్పిస్తున్న రాచన్న

**మర్పల్లి ఏప్రిల్ 20 ప్రభాతవార్త :**
ప్రభుత్వం రెండో విడత గొర్రెలు పంపిణీ చేస్తుందని రొండో విడ త గొర్రెల యూనిట్ కోసం దరఖాస్తు చేసుకోవాలని పశు సంవర్ధక శాఖ మర్పల్లి సహాయ సంచారకులు డాక్టర్ విజెయలక్షి అన్నారు మర్పల్లి మండలంలోని కోటమర్పల్లిలో గురువారం నాడు గొర్రె లబ్దిదారుల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గొర్రెల యూనిట్ 20 గొర్రె లు ఒక గొర్రె పోతుతో మొత్తం 21 గొర్రెలకు లక్ష75 వేల రూ పాయలు అవుతాయని సబ్సిడి పోను లబ్ది దారుడు 43750 రూపాయలు డిడి చెల్లించాలని అవి జిల్లా కలెక్టర్ ఖాతాలో జమ అవుతాయని తెలిపారు తర్వత లబ్ది దారుని పోన్‌కు గొర్రెల యూనిట్‌కు సంబంధించిన సమాచారం వస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో గోపాల మిత్ర ప్రభు రమేష్ నాయకులు రాచ న్న మల్లయ్య తదితరులు పాల్గోన్నారు.

## దాతలకు సన్మానం

**శంకర్‌పల్లి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త :** శంకర్‌పల్లి పట్టణంలో నిర్మిస్తున్న అయ్యప్పస్వామి దేవాలయంలో స్నానపు గదులు నిర్మించిన దాతలు గున్నాల కృష్ణారెడ్డి, బద్దం విష్ణువర్ధన్‌రెడ్డిల ను దేవాలయ కమిటీ సభ్యులు శాలువాలతో సత్కరించి గురువా రం వారిని సన్మానించారు. ఈసందర్భంగా దేవాలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ...నూతనంగా శంకర్‌పల్లి పట్టణంలో శ్రీఅయ్యప్ప దేవాలయాన్ని నిర్మిస్తున్నామన్నారు. ఇప్పటి వరకు ఎందరో దాతలు దేవాలయానికి సహకరించిన దాతలకు అయ్య ప్ప స్వామి దయ ఎల్లప్పుడు ఉంటుందన్నారన్నారు. ఈకార్యక్ర మంలో దేవాలయ కమిటీ సభ్యులు దండు మోహన్, మిర్యాల శ్రీనివాస్, అడ్వకేట్ విశ్వేశ్వర్, జూలకంటి పాండురంగారెడ్డి, కె.శ్రీనివాస్, నరసింహ, భరత్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

దాతలను సన్మానిస్తున్న దేవాలయ కమిటీ సభ్యులు

# రంజాన్ కిట్ల పంపిణీ

కోట్‌పల్లి మండల కేంద్రంలో సోదరీమణులకు రంజాన్ కిట్లు పంపిణీ చేస్తున్న మండల వ్యవసాయ కమిటీ చైర్మన్ ఉప్పరి మహేందర్

రంజాన్ కిట్లను అందజేస్తున్న చైర్‌పర్సన్

**కోట్‌పల్లి మండల కేంద్రంలో**
**కోట్‌వల్లి, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:** కోట్‌పల్లి మండల కేంద్రంలో మతసామర స్యానికి రంజాన్ పండుగ ఒక ప్రతీక అని తెలంగాణ ప్రభుత్వం తరఫున తాండూర్ శాసనసభ్యులు పైలట్ రోహిత్‌రెడ్డి గారి ఆదేశా ల ప్రకారం కోట్‌పల్లిలో గురువారం నాడు జామా మసీద్ దగ్గర మైనార్టీ సోదర సోదరీమణులకు రంజాన్ కిట్ల ు పంపిణీ మజీద్ కమిటీ మరియు సదర్ అన్వర్ ఆధ్వర్యంలో మండల వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ ఉప్పరి మహేందర్ చేతుల మీదుగా రంజాన్ సోదరీ మణులకు పంపి ణీ చేశారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ. పండుగ పూట ధనిక మరియు పేద అనే తారతమ్యం లేకుండా కొత్త బట్టలతో సంతోషమైన వాతావరణంలో పండు గ వేడుకలను జరుపుకోవాలని పేదలకు ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణ రాష్ట్ర వ్యా ప్తంగా బట్టల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగిందన్నారు. అందులో ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సమ్మయ్య, బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్‌గుప్తా, ప్రధాన కార్యదర్శి సుశీల్‌కుమార్, మైనార్టీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

**తాండూరు మున్సిపల్‌లో...**
**తాండూరు, ఏప్రిల్ 20, ప్రభాతవార్త :** రంజాన్ పర్వదినాన్ని దృష్టిలో ఉంచుకుని తాండూరు మున్సిపల్ చైర్‌పర్సన్ తాటికొండ స్వప్న పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ కిట్‌లను పంపిణీ చేశారు. గురువారం మున్సిపల్ పరిధిలోని మదీనా మసీదు ప్రాంతంలో ముస్లిం కుటుంబాలకు రంజాన్ కిట్‌లను అందజేశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ స్వప్న మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసిఆర్ అన్ని వర్గాల అభివృద్ధికి, సంక్షేమానికి కృషి చేస్తున్నారని అన్నారు. రంజాన్ పర్వదినాన్ని పురష్కరించుకుని పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ కిట్ల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. రంజాన్ పండగను అందరూ ప్రశాం తంగా జరుపుకోవాలని అన్నారు. అదేవిదంగా అందరికి ముందుగా రంజాన్ శుభా కాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యల పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోవాలి : చైర్మన్ జయరాజ్

శామీర్‌పేట విద్యుత్ ఎడిఈ ఆఫీస్‌లో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక (సిజిఆర్ఎఫ్) కార్యక్రమంలో చైర్‌పర్సన్ జయరాజ్‌కు ఫిర్యాదులు (వినతిపత్రం) అందజేసిన పలువురు సర్పంచులు,ఎంపిటిసిలు, రైతులు, వినియోగదారుల దృశ్యం

**శామీర్‌పేట, ఏప్రిల్ 20, ప్రభాతవార్త**
విద్యుత్ సమస్యలను పరిష్కరించుకోవటానికి వినియోగదారులు విద్యుత్ విని యోగదారుల పరిష్కార వేదిక (సిజిఆర్ఎఫ్)ను సద్వినియోగం చేసుకోవాలని సిజిఆ ర్ఎఫ్-2 చైర్‌పర్సన్ జయరాజ్ సూచించారు. గురువారం శామీర్‌పేటలోని విద్యుత్ ఎడిఈ ఆఫీస్ ప్రాంగణంలో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక (సిజిఆర్ఎఫ్) కార్యక్రమం జరిగింది. విద్యుత్ సమస్యలు తెలుపుకోవటానికి వేదిక ఏర్పాటు చేయటంతో వివిధ గ్రామాల నుంచి పలువురు ప్రజాప్రతినిధులు, రైతులు, రైతు సంఘాల వారు, విద్యుత్ వినియోగదారులు పాల్గొని విద్యుత్ సమస్యలను పరిష్కార వేదిక కమిటీకి ఫిర్యాదులు అందజేశారు. దీనిలో వినియోగదారుల నుంచి 34ఫిర్యాదులు అందినట్లు తెలిపారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ జయరాజ్ మాట్లాడుతూ విద్యుత్ సమస్యలు ఉంటే నగరంలోని వెంగళరావునగర్‌లో ఉన్న సిజిఆర్ఎఫ్‌కు వివరంగా రాతపూర్వకంగ పూర్తి వివరాలతో తెలియజేయవచ్చని అన్నారు. విద్యుత్ సమస్యలు, విద్యుత్ బిల్లులోని సమస్యలు, కొత్త సర్వీసులు ఇచ్చుటకు నిరాకరణ లేదా జాప్యం, పేరు, బదిలీ, సర్వీసు కేటగిరి మార్పు, విద్యుత్ సరఫరా పునరుద్ధరణ, ట్రాన్స్‌ఫార్మర్ల మార్పిడి, బకాయిల చెల్లింపు, విద్యు త్ సరఫరాకు సంబంధించిన ఏ ఇతర సమస్యలు, విద్యుత్ వినియోగదారుల సేవల పట్టిక (ఎన్ఓసి) అమలులో జాప్యం వంటి సమస్యలు, విద్యుత్ చట్టం, విద్యుత్ రెగ్యులేటరీ కమిషన్ వారి ఆదేశములకు లోబడి తగు విచారణ జరిపిన తరువాత పరిష్కరించబడుతుందని ఆయన వివరించారు. ఫిర్యాదు తెల్లకాగితంపై వ్రాసిపో స్టుద్వారా లేదా ఫ్యాక్స్ ద్వారా లేదా వ్యక్తిగతంగ పంపవచ్చని వివరించారు. ఫిర్యాదు చేయటానికి ఎటువంటి నమూనా లేదని, ఎటువంటి రుసుం కూడ చెల్లించ వలసిన అవసరం లేదన్నారు. దీనికి వకీలు కూడ అవసరం లేదని వివరించారు. అయితే ఈ వేదికలో విద్యుత్ కనెక్షన్స్, స్థంభాలు, ట్రాన్స్‌ఫార్మర్స్, మీటర్లు పలు సమస్యల గురించి ఫిర్యాదులు అందజేశారు. విద్యుత్ వినియోగదారుల సిజిఆర్ ఎఫ్ వేదిక పనితీరును ఆయన వివరించారు. పలువురు ప్రజాప్రతినిధులు,రైతులు పాల్గొని సమస్యలపై ఫిర్యాదులు చేశారు. అయితే శామీర్‌పేటలో విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం వేదిక సమావేశం ఉన్నట్లు ముందస్తు సమాచారం లేదని చాలా మందికి తెలియదని పలువురు రైతులు బికెఎస్ నాయకులు పేర్కొన్నారు. దీనికి చైర్‌పర్సన్ స్పందిస్తూ ఫిర్యాదులు పంపితే చాలు అని సమస్యలు పరిష్కరించటానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్ జయరాజ్‌తో పాటు కమిటీ మెంబర్ టెక్నికల్ లలిత, మెంబర్ ఫైనాన్స్ కె.శోభారాణి, మెంబర్ ఇండిపెండెంట్ గజేందర్, డిఇ శ్రీనాథ్‌రెడ్డి, శామీర్‌పేట ఎడిఈ రమణారెడ్డి, ఎఇలు సురేందర్, శ్రీనివాస్‌గౌడ్, సబ్‌ఇంజనీర్లు యాదగిరి, శ్రీధర్, అధికారులు, సిబ్బంది, సర్పంచులు జామ్ రవి, నర్సింహ్మారెడ్డి, ఇస్తారి,ఎంపిటిసి జి.హన్మంత్‌రెడ్డి, బికెఎస్ నాయకులు సురేందర్‌రెడ్డి, రైతులు, వినియోగదారులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సత్వర న్యాయం కోసం న్యాయసలహా కేంద్రం : జిల్లా న్యాయమూర్తి సుదర్శన్

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా న్యాయమూర్తి సుదర్శన్

**కొడంగల్,ఏప్రిల్ 20ప్రభాతవార్త**
రైతులకు సత్వర న్యాయం కోసమే న్యాయ సలహా కేంద్రాలను ప్రారంభించడం జరిగిందని వికారాబాద్ జిల్లా కోర్టు న్యాయమూర్తి కే.సుదర్శన్ అన్నారు.గురువారం కొడంగల్ మండలంలోని పర్సాపూర్ గ్రామంలోని రైతు వేదికలో వ్యవసాయ న్యాయ సలహా కేంద్రాన్ని ప్రారంభించేందుకు విచ్చేసిన ఆయన రైతులకు పలు సల హాలు,సూచనలు అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గ్రామీణ ప్రాం తాల నుంచి పట్టణాలకు వచ్చి వారి సమస్యలను తెలిపేందుకు ఇబ్బందులు పడుతు న్నారని సత్వర న్యాయం జరిగేందుకు సలహా కేంద్రాలు ఎంతో దోహదపడుతాయ న్నారు.తెలంగాణా రాష్ట్రంలో మొట్టమొదట ఉమ్మడి వరంగల్ జిల్లాలోని బొమ్మెం గత కొద్ది రోజుల క్రితమే ప్రారంభించడం జరిగిందన్నారు.వికారాబాద్ జిల్లాలో మొ ట్టమొదటి వ్యవసాయ న్యాయ సలహా కేంద్రం పర్సాపూర్‌లో ప్రారంభించడం జరిగిందన్నారు.కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణీ ఏలాగో గ్రామీణ ప్రాంతాల్లో రైతువేదికల్లో ఈ న్యాయసలహా కేంద్రం అదేవిధంగా పనిచేస్తుందన్నారు.ఈ రైతు వేదికలో ఎరువులు,విత్తనాలు,పురుగు మందులకు సంభందించి నకిలీ వాటిని వాడి నష్టపోయిన రైతులు న్యాయం కోసం ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.ఇతర భూ సమస్యలు సైతం ఉంటే ఫిర్యాదు చేసుకునే వీలు ఉంటుందన్నారు.వాటిని జిల్లా న్యాయ స్థానం దృష్టికి తీసుకొని వస్తారని అన్నారు.ప్రస్తుతం ఏర్పాటు చేసిన న్యా య సలహా కేంద్రంలో స్వచ్ఛంధ కార్యకర్తలను తమ ఫిర్యాదులను తీసుకొని జిల్లా స్థాయికి అందజేసేందుకు వారు ఉపయోగపడుతారని ఆయన వివరించా రు.కార్యక్రమంలో వికారాబాద్ డివిజన్ న్యాయమూర్తి శీతల్,బార్ అసోసియోషన్ అధ్యక్షులు వెంకటయ్య,జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ గ్రామ సర్పంచ్ సయ్యద్ అంజద్,గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు

విద్యార్థులకు పుస్తకాలు అందజేస్తున్న జడ్పీటీసీ, ఎంపీపీలు

**షాబాద్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త :**
ప్రైవేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు పనిచేస్తున్నాయని షాబాద్ జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి, ఎంపీపీ కొట్ల ప్రశాంతిమహేందర్‌రెడ్డి తెలిపారు. గురువారం షాబాద్ మండల పరిధిలోని తిర్మలాపూర్ గ్రామంలో ప్రాథమిక పాఠశాల సుందరీకరణ, ప్రహారీ గోడ ప్రారంభోత్సవానికి వారు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. గ్రామానికి చెందిన గోపాల్‌రెడ్డి రూ.2లక్షలతో పాఠశాల ప్రహారీ గోడ నిర్మించినందుకు అతన్ని ఘనంగా సన్మానించారు. అదేవిధంగా గ్రామానికి చెందిన మరికొంత మంది బెంచీలు, గ్రీన్‌బోర్డు, పెయింటింగ్, ఫ్యాన్లను అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రైవేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు పనిచేస్తున్నాయన్నారు. విద్యార్థుల సమస్యలను గుర్తించి పాఠశాలకు ఆర్థిక సహాయం చేసిన గ్రామస్థులను అభినందించారు. గ్రామంలో 5మంది విద్యార్థులు ఉన్న ఇప్పుడు 35 మంది విద్యార్థులను తయారు చేసిన పాఠశాల ప్రధానోపా ధ్యాయుడు రాజేంద్రప్రసాద్‌ను వారు అభినందించి ఘనంగా సన్మానించారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాల న్నారు. ఈకార్యక్రమంలో వైస్ ఎంపీపీ జడల లక్ష్మి, ఏఎంసీ మాజీ చైర్మెన్ నక్క శ్రీనివా స్‌గౌడ్, ఎంపీడీవో అనురాధ, ఎంఈవో శంకర్‌రాథోడ్, సర్పంచ్ శ్రీధర్‌రెడ్డి, ఎంపీటీసీ పార్వతమ్మ, మాజీ సర్పంచ్ గోపాల్‌రెడ్డి, పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు గోవర్ధన్‌యాదవ్, మండల అధ్యక్షులు సుదర్శన్, కార్యదర్శి కృష్ణ, పీఆర్టీయూ నాయకులు యాదయ్య, బందయ్య, లక్ష్మణ్, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

## సిఈఐఆర్ ద్వారా 24గంటలలో సెల్‌ఫోన్ ఆచూకి లభ్యం : జిల్లా ఎస్పీ కోటిరెడ్డి

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** సీఈఐఆర్ వైబ్‌సైట్ ద్వారా జిల్లా లో మొదటి సెల్‌ఫోన్ ఆచూకి కొనుగోనడం జరిగిందని జిల్లా ఎస్పీ తెలిపా రు.దౌల్తాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో దౌల్తాబాద్ గ్రామంలో డి .కషప్ప తండ్రి మల్కాప్ప రాత్రి సమయంలో తన సెల్ ఫోన్‌ను దగ్గర పెట్టుకొని తన ఇంట్లో నిద్రిస్తుండగా గుర్తు తెలియని వ్యక్తి కషప్ప సెల్‌ఫోన్ చోరీ చేయడం జరిగింది ఈ విషయంపైన దౌల్తాబాద్ ఎస్ఐ రమేష్‌కు ఫీర్యాదు రాగా రమే ష్ ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా వెంటనే అట్టి సెల్ ఫోన్ వివరాలు సిఈ ఐఆర్ వెబ్ సైట్‌నందు నమోదు చేయడం జరిగింది.తరవాత సెల్‌ఫోన్‌పై సిఈఐఆర్ వెబ్‌సైట్ ద్వారా ఇన్వెస్టిగేషన్ చేసి కేవలం 24గంటల లోపే సెల్ ఫోన్‌ను పట్టుకన్నారు.గురువారం జిల్లా అదనపు ఎస్పీ మురళీధర్ చేతుల మీదుగా బాధితునికి అందించారు.కావున జిల్లా ప్రజలు తమ పడిపోయిన లేదా చోరీకి గురి అయిన సెల్ ఫోన్‌ల యొక్క వివరాలు తప్పనిసరిగా సీఈ ఐఆర్ వెబ్‌సైట్‌లో నమోదు చేసుకొని పోలీస్ అధికారులకు సహకరించా లని,సీఈఐఆర్ వెబ్‌సైట్ సమచారం అందరికి తెలియజేయాలని జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఎస్‌బి ఇన్స్‌పెక్టర్ రామకృష్ణ,దౌల్తాబాద్ ఎస్‌హెచ్ఓ రమేష్,ఐటిటసిటి విమెన్ సబ్ ఇన్స్‌పెక్టర్ శైలజ,ఐటిటసిటి హెడ్ కానిస్టేబుల్ కేశవులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లంపేటలోని ఆర్‌కే డిస్టలరీస్‌లో అగ్నిప్రమాదం

**-ప్రమాదం జరిగినా బయటకు పొక్కనీయకుండా దాచిపెడుతున్న యాజమాన్యం**

**మేడ్చల్, ఏప్రిల్ 20. ప్రభాతవార్త ఃి**
ఎల్లంపేట గ్రామ పరిధిలోని ఆర్‌కే డిస్టలరీస్‌లో గురు వారం అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. స్థానికంగా బీరు కంపనీగా చెప్పుకునే ఇందులో గురువారం మ ధ్యాహ్నం సమయంలో కంపనీలో మంటలు అంటుకు న్నాయి, తీవ్రంగా మంటలు అంటుకోవడంతో కంపనీ లో పని చేస్తున్న కార్మికులు భయాందోళనకు గురై పలుగులు తీశారు. కంపనీలు ఎక్కువగా మహిళలు పని చేస్తుండటంతో తీవ్ర భయాందోళనకు గురైనట్లు తెలిపారు. కాగా కంపనీ యాజమాన్యం మాత్రం ఈ విషయాన్ని బయటకు పొక్కనీయకుండా జాగ్రత్త పడి నట్లు తెలుస్తుంది. పోలీసులకు సమాచారం ఇచ్చిన యాజమాన్యం కేవలం పోలీసులను మాత్రమే అనుమ

కంపనీలు చెలరేగుతున్న మంటలు

తించి ఇతరులెవరిని అనుమతించకపోవడం శోచనీయం, మద్యం తయారుచేసేందుకు గాను ఉపయోగించే ఆల్క హాల్ ఉండటంతో ఆల్కహాలిక్ ద్రవ్యం అగ్నికి గురై ప్రమాదం జరిగే అవకాశం ఉన్నందున ఇక్కడ ప్రమా దం జరిగిఉండవచ్చుననే అనుమానం వ్యక్తం చేస్తున్నా రు. విలేకనులను కూడ అనుమతించకపోవడంపై పలు అనామాలు వ్యక్తం అవుతున్నాయి. అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను అర్మి అదుపులోకి తెచ్చారు. సంఘటన స్థలాన్ని మేడ్చల్ ఏసీపీ వెంకటరెడ్డి, సీఐ రాజశేఖర్‌రెడ్డి సందర్శించి పరిశీలించారు. రాత్రి పొద్దుపోయే వరకు ఎలాంటి వివరాలు తెలుపలేదు.

మండలను ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

## స్వదేశీ చేనేత హస్తకళలను ఆదరించాలి

**- మున్సిపల్ చైర్‌పర్సన్ తాటికొండ స్వప్న**

చేనేత హస్త కళామేళాను ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్.

**తాండూరు, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:**
పాశ్చాత్య సంస్కృతి వేళ్లునుకుంటున్న తరుణంలో స్వదేశీ చేనేత, హస్తకళల ను ప్రతి ఒక్కరు ఆదరించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ తాటికొండ స్వప్న అన్నారు. తాండూరు పట్టణంలోని ఆర్యవైశ్య కళ్యాణ మంటపంలో ఏర్పాటు చేసిన చేనేత హస్త కళామేళాను గురువారం మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్న ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పోచంపల్లి, కళంకారి డ్రెస్సులు, మంగళగిరి, ఉప్పాడ చీరలు, వరంగల్ టవల్స్, రాజస్తాన్, గద్వా ల చీరలు, ఏటి కొప్పాక-కొండపల్లి కొయ్య బొమ్మలు, హైదరాబాద్ మంచి ముత్యాలు, ఖాదీ రెడీమేడ్ దుస్తులు అద్భుతంగా ఉన్నాయని అన్నారు. ప్రతి యేటా ఇక్కడ అమ్మకాలు చేపట్టడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఎంతో నియమనిష్టలతో రోజుల తరబడి కష్టపడి తయారు చేస్తున్న హస్తకళలకు ప్రజలు ప్రోత్సహించాలని అన్నారు. స్వదేశీ చేనేత హస్తకళలను ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బోయ రవి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ భవన నిర్మాణ స్థలాన్ని మార్చండి

**- మున్సిపల్ కమిషనర్‌కు కోఆప్షన్ సభ్యురాలు వినతి**

కమిషనర్‌కు ఫిర్యాదు చేస్తున్న కోఆప్షన్ సభ్యురాలు ఉశ

**తాండూరు, ఏప్రిల్ 20, ప్రభాతవార్త :** తాండూరు మున్సిపల్ పరిధిలోని గాంధీనగర్‌లో నిర్మించతలపెట్టిన అంగన్‌వాడి భవన నిర్మాణ స్థలాన్ని మార్చా లని బిఆర్ఎస్ పార్టీ కోఆప్షన్ సభ్యురాలు, మాజీ కౌన్సిలర్ బిడ్కర్ ఉశ, టిఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు బిడ్కర్ రఘులు గురువారం మున్సిపల్ కమిష నర్ శంకర్‌సింగ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గతంలో కౌన్సిలర్‌గా ఉన్న సమయంలో గాంధీనగర్‌లోని కమ్యూనిటీ భవనం సమీపంలోని స్థలంలో మినీ ఫంక్షన్‌హాల్ నిర్మించేందుకు తీర్మానం చేయడం జరిగిందని కమిషనర్‌కు వివరించారు. ప్రస్తుతం అదే స్థలంలో అంగన్‌వాడి భవనాన్ని నిర్మించడం తగదని అన్నారు. మినీ ఫంక్షన్ హాల్ నిర్మించేందకు తీర్మానం చేసిన స్థలంలో కాకుండా అంగన్‌వాడి భవన నిర్మాణాన్ని వేరే చోటికి మార్చాలని డిమాండ్ చేశారు.

## కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన కౌన్సిలర్

**తాండూరు, ఏప్రిల్ 20, ప్రభాతవార్త :**
తాండూరు మున్సిపల్ పరిధిలోని 13వ వార్డు కౌన్సిలర్ వరాల శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. ఈ మేరకు గురువారం తన రాజీ నామా పత్రాన్ని వాట్సాప్ ద్వారా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు టి. రామ్మో హన్‌రెడ్డికి పంపించారు. గత మూడున్నర సంవత్సరాలుగా వార్డులో ఎలాంటి అభివృద్ధిచేయలేదని, అంతేకాకుండా తాండూరు మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్‌లీడర్‌గా నియమించి తనను తొలగించారని ఆయన పేర్కొన్నారు. ఈ విషయంపై మనస్థాపానికి గురై రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.

## ముస్లింలకు ఇఫ్తార్ విందు

ఇఫ్తార్ విందులో పాల్గొన్న ముస్లీం సోదరులు

**కొడంగల్,ఏప్రిల్ 20ప్రభాతవార్త**
ముస్లీం సోదరులు పవిత్రంగా కొలిచే రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ ఎస్టీసెల్ మండల అధ్యక్షులు తార్యానాయక్ అధ్వర్యంలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు.మండల పరిధిలోని టేకుల్‌కోడ్ గ్రామంలో గురువారం సాయంత్రం ఉపావాస దీక్షల ఉపశమనం సమయంలో వివిధ రకాల పండ్లు ఖర్జురాలు తదితర వాటితో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రంజాన్ మాసంలో ముస్లీం సోదరులు నెలరోజుల పాటు కఠోర ఉపవాసదీక్షలతో అల్లాను ప్రార్థించడం జరుగుతుంద న్నారు.కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ శంకర్‌నాయక్,కాంగ్రేస్ పార్టీ మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్ష

మసీదుల వద్ద ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్

## రంజాన్‌కు అన్ని ఏర్పాటు పూర్తిచేయాలి: ఎమ్మెల్యే

**మెహిదీపట్నం, ఏప్రిల్ 20,ప్రభాతవార్త :** రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని మసీదుల వద్ద నిర్వహించే ప్రార్థనలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్ వివిధ విభాగాల అధికారులను ఆదేశించారు. కార్వాన్ నియోజకవర్గ పరిధిలోని అన్ని మసీదులను జీహెచ్ఎంసీ, విద్యుత్, జల మండలి అధికారులతో పాటు మసీద్ కమిటీ సభ్యులతో కలిసి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా మసీదుల వద్ద అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. పిచ్చి మొక్కలను తొలగించడంతో పాటు పరిసరాలను శుభ్రం చేసి విద్యుత్, తాగునీటిని ఏర్పాటు చేయాలన్నారు. సీసీ, బీటి రోడ్ల మరమత్తులు, వైట్‌వాష్, క్యాషీపీట్ వర్క్ పనులను వెంటనే పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని కోరారు. నియోజకవర్గ పరిధిలోని ఓవైసీ గ్రౌండ్ ఈద్గా, ఫెన్షన్‌పుర, కులీకుతుబ్‌షా, 7టూంబ్స్, పంచ్‌ఖానా, హఖీంపేట్ ఈద్గాలను పరిశీలించారు. ఆయన వెంట స్థానిక కార్పొరేటర్లు, మసీద్ కమిటీ సభ్యులు, అధికారులు ఉన్నారు.

### ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి : శంకరరాజు

విద్యార్థులకు ట్రాఫిక్‌పై అవగాహన కల్పిస్తున్న శంకర్‌రాజు

**సైఫాబాద్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త:** వాహనదారులు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ జి.శంకర్‌రాజు అన్నారు. అతివేగం ప్రమాదకరమని, కుటుంబ సభ్యులకు కన్నీటిని మిగల్చరాదని, ప్రశాంతంగా ప్రయాణంచేసి కుటుంబంలో ఆనందాన్ని నెలకొల్పాలని కోరారు. బేగంపేట టిటిఐ స్టాఫ్ ఎస్ఐ సిహెచ్.జ్యోతి, చక్రధర్,వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో గురువారం బషీర్‌బాగ్‌లోని రుషి పబ్లిక్ స్కూల్‌లో 'రోడ్డు భద్రత ట్రాఫిక్‌పై' జరిగిన కార్యక్రమంలో శంకర్‌రాజు మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మైనర్ డ్రైవింగ్, స్టాప్ లైన్, రాంగ్ రూట్, ట్రిబుల్ రైడింగ్, సెల్ ఫోన్ డ్రైవింగ్ వివిరించడం జరిగింది. స్కూల్ విద్యార్థులకు, సిబ్బందికి ఆయన జీబ్రా క్రాసింగ్, వద్ద మాత్రమే రోడ్డు దాటాలని, రోడ్డు మీద నడిచేవారు దృష్టి, మనసు పూర్తిగా రోడ్డుమీద లగ్నం అయి ఉండాలన్నారు.వాహనాలు నడిపేవారు ఖచ్చింతంగా డ్రైవింగ్ లైసెన్స్, ఫిట్నెస్ సర్టిఫికేట్ కలిగియుండాలని, ద్వీచక్రవాహనం నడిపేవారు హెల్మట్ ధరించాలని, కార్లు నడిపేవారు సీట్ బెల్టు పెట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ వ్యవస్థాపకుడు సుబ్రహ్మణ్యం, కార్యదర్శి పద్మచందర్, ప్రిన్సిపల్ కవితానారాయణ తదితరులు పాల్గొన్నారు.

## చారిత్రక కవి నన్నెచోడుడు

### ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్

నన్నెచోడుడు సంస్మరణ కార్యక్రమంలో ప్రసంగిస్తున్న బండ శ్రీనివాస్

**ధర్నాచౌక్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త:** వేయి సంవత్సరాల క్రితం చారిత్రక కవి నన్నెచోడుడు అని ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మన్ బండ శ్రీనివాస్ కొనియాడారు. గురువారం చిక్కడపల్లి త్యాగరాయగాననసభలోని కళాసుబ్బారావు వేదికపై నిర్వహిస్తున్న శతాబ్ది పూర్వ మహనీయుల యాదిలో భాగంగా నన్నెచోడుడు సంస్మరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై శ్రీనివాస్ మాట్లాడుతూ చారిత్రక ప్రబంధ కవి నన్నెచోడుడును స్మరించుకోవటం అంటే తెలుగు భాషా ఔన్నత్యాన్ని గుర్తు చేసుకోవటమేనన్నారు. సిఎం కేసీఆర్‌కు కవులను,పండితులను స్మరించుకోవటం ఎంతో ఇష్టమని, ఆదిశగా గానసభ చేస్తున్న వినూత్న కార్యక్రమాలు అభినందనీయమని అన్నారు. ప్రముఖ గీత రచయిత డాక్టర్ వడ్డేపల్లి కృష్ణ మాట్లాడుతూ నన్నెచోడుడు పదకొండవ శతాబ్దికి చెందిన చోళ వంశంకు చెందిన వారని, రాజరాజ శిఖామణిగా ఖ్యాతి గాంచిన ఆయన కళిదాసు కుమార సంభవం సంస్కృత కావ్యాన్ని తెలుగులోకి అనువదించారని గుర్తు చేశారు. గానసభ అధ్యక్షులు కళా జనార్ధన్‌మూర్తి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కవి తంగారాల చక్రవర్తి, సూరి భగవంతం ట్రస్ట్ ఎస్.బి.రాం, గాయకుడు రామ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

## గోవులకు పూజలు

**అఫ్జల్‌గంజ్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త:** గోషామహల్ నియోజకవర్గంలో ఉన్న గోశాలల్లో ఆవులకు భక్తులకు తమకు తొచ్చిన విధంగా ఆహారాన్ని అందచేశారు. ఆలయాల వద్ద ప్రత్యేక పూజలు చేశారు. ఇమ్లీబన్‌లోని గోశాలల్లో గోవులకు భజరంగ్‌సేనా ఉపాధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మన్‌రావుగుప్త గడ్డివేసి ప్రత్యేక పూజలు చేశారు.ఈకార్యక్రమంలో మనోజ్, రంజనీ, భాజాల్, శైలజా, సునీల్‌అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

# బహుముఖ ప్రజ్ఞాశాలి యండమూరి వీరేంద్రనాథ్

**నాంపల్లి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :** యండమూరి వీరేంద్రనాథ్ ప్రముఖ నాటక, టీవి, సినీరచయిత, దర్శకుడు, వ్యక్తిత్వ వికాస నిపుణుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి అని వక్తలు కొనియాడారు. తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ, రాష్ట్ర ఫిలిం డెవపల్‌మెంట్ కార్పొరేషన్‌ల సౌజన్యంతో శ్రీ కళానికేతన్ హైదరాబాద్ 58వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని యండమూరి వీరేంద్ర నాథ్‌కు తెలుగు నాటకరంగ దినోత్సవం సందర్భంగా జాగృతి-శ్రీకళానికేతన్ రంగస్థల పురస్కారం, సాధు శ్యాంప్రసాద్ కల్చరల్ గోల్డ్‌మెడల్‌ను నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ వద్దనున్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో కేంద్రీయ విశ్వవిద్యాలయ విశ్రాంతాచార్యుడు ఆచార్య డి.ఎస్.ఎన్.మూర్తి సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన శ్రీకళానికేతన్ అధ్యక్షుడు సాధు శ్యాంప్రసాద్ విశిష్ట అతిథులు కళాపోషకుడు డా. ఓ.శ్రీనివాసరెడ్డి, కృష్ణవంశీ, డా. బి.వి. పట్టాభిరామ్, ఉప్పలూరి సుబ్బరాయశర్మ, ఆచార్య అప్పాజోస్యుల సత్య నారాయణతో కలిసి యండమూరి వీరేంద్రనాథ్‌ను ఘనంగా సత్కరించి జాగృతి -శ్రీకళానికేతన్ రంగస్థల పురస్కారం, సాధు శ్యాంప్రసాద్ కల్చరల్ గోల్డ్‌మెడల "ను బహూకరించారు. సభకుముందు జరిగిన సాంస్కృతిక కార్యక్రమంలో పరమాత్ముని శివరాం రచన దర్శకత్వంలో రూపొందిన సిరిమువ్వ కల్చరల్

యండమూరిని రంగస్థల, గోల్డ్‌మెడల్‌తో సత్కరిస్తున్న కృష్ణవంశీ, శ్రీనివాసరెడ్డి, శ్యాంప్రసాద్, వట్టాభిరామ్ తదితరులు

అసోసియేషన్ సమర్పణలో సమాజంలో మధ్యతరగతి ప్రజలు ఎదుర్కొంటున్న తీవ్ర సమస్యలు, బలవుతున్న ఆ నిర్భాగ్యుల జీవితం ఇతివృత్తంగా దా"రుణం" నాటిక ప్రదర్శన ఆహూతులను ఎంతగానో ఆలోచింపజేసి ఆకట్టుకుంది. చివరిగా అతిథుల చేతులమీదుగా కళాకారులను సన్మానించారు.

# జల మండలి అధికారులు నీటి కనెక్షన్ల తనిఖీలు ఆపాలి

**నార్సింగి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :** ఓవైపు ప్రజలు నీటి సరఫరా సవ్యంగా లేక ఇబ్బందులు పడుతుంటే మరోపక్క జల మండలి అధికారులు కాలనీల్లో తిరుగుతూ నీటి కనెక్షన్ల తనిఖీలు అంటూ ప్రజలను వేధించడం తగదని మణికొండ మున్సిపల్ వైస్ ఛైర్మన్ కె.నరేందర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం మణికొండ మున్సిపల్ పరిధిలోని శ్రీనివాస కాలనీ, ఆర్.కే కంట్రీ కాలనీలలోని అపార్టుమెంట్లలో జలమండలి అధికారులు తనిఖీలు చేస్తున్న విషయం తెలుసుకుని నరేందర్‌రెడ్డి అక్కడికి వెళ్లారు. అధికారుల తీరుపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేయడంతో వారిని శాంతిప చేసిన తరువాత ఆయన అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నడి వేసవిలో ప్రజలు నీటి సరఫరా సవ్యంగా లేక అవస్థలు పడుతుంటే మీరు వచ్చి నల్లా కనెక్షన్లను తనిఖీ చేస్తామనడం హాస్యాస్పందంగా ఉందన్నారు. ప్రజలకు సరిపడా నీటిని సరఫరా చేయడంలో అలసత్వం వహించవద్దని, నీటి సరఫరాను పెంచాలని డిమాండ్ చేశారు. ఇళ్లల్లోని బోర్లు అడుగంటి పోవడంతో చాలా మంది ట్యాంకర్లను తెప్పించుకొని వాడుకుంటున్నారని, ఈ నీటి ఎద్దడి సమస్యను జల మండలి అధికారులు పరిష్కరిస్తే ప్రజలు స్వచ్ఛందంగా మీ తనిఖీలకు సహకరిస్తారని,

నీటి కనెక్షన్ల తనిఖీ వేధింపులు ఆపాలని జల మండలి అధికారులకు సూచిస్తున్న మణికొండ వైస్ ఛైర్మన్ కె.నరేందర్‌రెడ్డి

సకాలంలో నీటి బిల్లులు చెల్లిస్తారని ఛైర్మన్ కె.నరేందర్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు సిద్దప్ప, మున్సిపల్ బిజెపి అధ్యక్షులు బీరప్ప, కాలనీ వాసులు బాబురావ్, ప్రసాద్, వినయ్ పాల్గొన్నారు.

కంటోన్మెంట్‌లో టిడిపి సమావేశంలో పాల్గొన్న ముప్పిడి గోపాల్ తదితరులు

### టిడిపి పూర్వవైభవం తెస్తాం : ముప్పిడి గోపాల్

**కంటోన్మెంట్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త:** కంటోన్మెంట్‌లో కుంచుకోటగా నిలిచిన టిడిపికి పూర్వవైభవం తెచ్చేందుకు కార్యకర్తలు,నాయకులు సమిష్టిగా పనిచేయాలని కంటోన్మెంట్ నియోజకవర్గానికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు ముప్పిడి గోపాల్ తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు జన్మదినాన్ని పురసస్కరించుకొని గురువారం కంటోన్మెంట్‌లోని వివిధ ప్రాంతాల్లో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముప్పిడి గోపాల్ మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వ హయాంలోనే అడ్డగుట్టలో నివాసం ఉంటున్న వేలాది మంది నిరుపేదలకు నిలువ నీడ కల్పించి ఇండ్ల పట్టాలు కల్పించిన ఘనత టిడిపికే దక్కిందన్నారు. అదే విధంగా కిలో రూ. 2 బియ్యం పథకం, జన్మభూమి, శ్రమదానం కార్యక్రమాలతో అనే అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు. అదే విధంగా కంటోన్మెంట్‌లో టిడిపికి పూర్వ వైభవం తెచ్చేందుకు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలన్నారు. కార్ యక్రమంలో టిడిపి నాయకులు పరమేశ్, వేణుగోపాల్, నర్సింగరావ్, శ్రీనివాస్, సోనూ, పరమేశ్వరీ, రేణుక, జయలక్ష్మి, శ్రీకాంత్ పాల్గొన్నారు.

### సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడమే ధ్యేయం : జంపన ప్రతాప్

**కంటోన్మెంట్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త:** కంటోన్మెంట్‌లో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడడమే తమ ధ్యేయమని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ తెలిపారు. అమావాస్య ను పురస్కరించుకొని గురువారం 1వ వార్డు బాపూజీ నగర్‌లోని శ్రీదేవీ నల్లపోచమ్మ,జయ నగర్‌లోని నల్లపోచమ్మ, చిన్నతోకట్టలోని కట్టమైసమ్మ దేవాలయాల్లో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాలను ప్రముఖ వ్యాపార వేత్త రఘుచరణ్, బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ ఛైర్మన్ టీ.ఎన్.శ్రీనివాస్‌లతో కలిసి అన్నదాన కార్ యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జంపన మాట్లాడుతూ అమావాస్యను పురస్కరించుకొని కొన్ని సంవత్సరాల నుంచి అమ్మవారి దేవాలయాల వద్ద అన్నదానం చేపట్టడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జహీంగీర్, దుర్గయ్య, ప్రేమ్ ముదిరాజ్, రాముగౌడ్, గోపి, శశి, క్రాంతి,అరుణ్, జ్వాలా తదితరులు పాల్గొన్నారు.

### చెత్త సేకరణ సమస్యపై
### నేడు బండ్లగూడ కార్పొషన్ ఎదుట ధర్నా : కృష్ణారెడ్డి

**నార్సింగి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :** బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ పరిధిలోని ఇళ్లనుంచి చెత్త సేకరణ విషయంలో అధికారులు, పాలకులు చేస్తున్న నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్నామని ఆ పార్టీ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి పేర్కొన్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్ద కాలంగా చెత్త సేకరణ ఆటో కార్మికులు రెండు రోజులకు ఓమారు ఇళ్ల వద్దకు వచ్చి చెత్తను సేకరిస్తున్నారని తెలిపారు. ఇటీవల బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ పరిధిలో అధికారులు, పాలకులు కొత్తగా 20 చెత్త ఆటోలను కేటాయించారని, వాటిని పాత వారికి కాకుండా కొత్త వారికి ఇవ్వడంతో గొడవలు ప్రారంభమయ్యాయన్నారు. ఈ విషయంలో చెత్త ఆటో కార్మికులు భౌతిక దాడులు చేసుకొని పోలీసు స్టేషన్లను కూడా ఆశ్రయించారు. పాతవారికే కొత్తఆటోలు కేటాయించి న్యాయంచేయాలని కోరుతూ 75 మంది చెత్త ఆటో కార్మికులు, చెత్తను ఎత్తకుండా నాలుగు రోజులుగా కార్పొరేషన్ కార్యాలయం వద్దనే వండుకొని తింటూ శాంతియుత నిరసనను వ్యక్తం చేస్తున్నారరని తెలిపారు. దీంతో ఇళ్లల్లో చెత్త పేరుకుపోయి ప్రజలు అవస్థలు పడుతున్నా సంబంధిత అధికారులు గాని, ప్రజా ప్రతినిధులుగాని పట్టించుకోవడంలేదన్నారు. ఈవిషయంపై కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా చేస్తున్నామని, కార్పొరేషన్ పరిధిలోని కాంగ్రెస్ శ్రేణులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని అధికారులు, పాలకులు దిగి వచ్చేలా చేద్దామని కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు.

### అన్ని కుల మతాలను గౌరవిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వం..పన్నాల

**నాచారం, ఏప్రిల్ 20 ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం అన్ని కుల మతాలను గౌరవిస్తుందని, పండుగలను ఘనంగా జరుపుకునేందుకు చర్యలు తీసుకుంటుందని కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి పేర్కొన్నారు. మల్లాపూర్ జమమసీద్, ఈద్గా, గ్రీన్‌హిల్స్ కాలనీ మసీదుల సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో కార్పొరేటర్ పాల్గొన్నారు. కార్యక్రమంలో నాయకులు పల్లకిరణ్‌కుమార్‌రెడ్డి, తండా వాసు గౌడ్, మసీద్ పెద్దలు అల్తాఫ్, మసూద్, రెహ్మాన్, హఫీజ్, పాషా, అన్వర్, ఉమర్, బుబు, జహంగీర్, ధర్యారెడ్డి, రంగారెడ్డి, సీతల స్వామి, విజయ్, ఎల్లేష్, రఘు పాల్గొన్నారు.

### ప్రభుత్వ పాఠశాలకు బెంచీలు అందజేత

**నార్సింగి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :** మణికొండ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు రోటరీ క్లబ్ సికింద్రాబాద్ సన్‌రైస్ టీం గురువారం 196.డబుల్ డెస్క్ బెంచీలు అందజేశారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ సన్‌రైస్ చైర్మన్ పవన్ తిబ్రేవాల మాట్లాడుతూ కార్పొరేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను మార్చేందుకు దాతలు,ఎన్జీఓ సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. ఇటీవల పదో రతగతి ఫలితాలలో సర్కారు బడులు సైతం 100కు వందశాతం ఫలితాలు సాధిస్తుండడం సంతోషించదగ్గ విషయమన్నారు. సర్కారు బడుల బాగుకు మా సంస్థ ఉడతా భక్తిగా సహకారం అందిస్తుంటుందని పవన్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాజేష్, సమీర్ గుప్త, మణికొండ మున్సిపల్ వైస్ ఛైర్మన్ కె.నరేందర్‌రెడ్డి, ఫ్లోర్ లీడర్ కె.రామకృష్ణారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంగ్య నాయక్, శ్రీనివాస్‌లతో పాటు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబ సబ్యులను చెక్కును అందజేస్తున్న సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి

### ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే బాలిక మృతి : సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి

**జవహర్‌నగర్, ఏప్రిల్ 20, ప్రభాతవార్త :** ప్రబుత్వం నిర్లక్ష్యం వల్ల ఇటీవల బాలిక ఆమ్రిన్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిందని టీ పి సి సి అధికార ప్రతినిధి, కాంగ్రెస్ పార్టీ మేధ్చల్ నియోజకవర్గం కో ఆర్డినేటర్ సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ఆరోపించారు. గురువారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శివాజీ నగర్ మార్వాడి లైన్ లో నివసించే మృతురాలి కుటుంబ సబ్యులను ఆయన స్థానిక నాయకులతో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సబ్యులకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం హరి వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. జవహర్ నగర్ ప్రధాన రోడ్డు పనులు చేపట్టి సంవత్సరం గడుస్తున్న పూర్తి చేయలేదని, ప్రబుత్వం నిర్లక్ష్యంతోనే 13 ఏళ్ల చిన్నారి రోడ్డు ప్రమాదంలో మరణించిందని ఆరోపించారు. చిన్నారి మృతికి ప్రబుత్వం, స్థానిక మంత్రి, కార్పొరేషన్ పాలకవర్గం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. మృతురాలి కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కిరణ్ చౌదరి, అనంతలక్ష్మి, గండి సునీత, మాట్ల శ్రీనివాస్, చింత విజయ శేఖర్, శంకర్, ధనమ్మ, జయమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### పేదలకు సహాయ సహకారాలు అందిస్తా : పిడమర్తి రవి

**కంటోన్మెంట్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త:** కంటోన్మెంట్‌లోని వివిధ ప్రాంతాల్లో నివాసం ఉంటున్న పేద ప్రజలకు ఎల్లప్పుడు సహాయ సహకారాలు అందిస్తామని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి తెలిపారు. కంటోన్మెంట్ 4వ వార్డు పికెట్ గాంధీ కాలనీలో నివాసం ఉంటున్న సి.హెచ్.కుమార్ తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న పిడమర్తి రవి వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

### ఆయుష్మాన్ భారత్ యోజన శిబిరం ప్రారంభం

**అడ్డగుట్ట,ఏప్రిల్ 20 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో గురువారం మోండా డివిజన్‌లోని శివాజీ నగర్‌లో ఏర్పాటు చేసిన ఆయుష్మాన భారత్‌యోజన శిబిరాన్ని మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక ప్రారంభించారు. ఈ సందర్భంగా దీపిక మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మనో హ్లాన్ ససింగ్, ఠాకూర్, సత్య నారాయణ, వినేయ్, అనీల్, నరేశ్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

### పేదల పెన్నిధి సిఎం కెసిఆర్: కార్పొరేటర్



ఇళ్లపట్టాలు అందజేస్తున్న కార్పొరేటర్ ప్రేమల శ్రీనివాస్ తదితరులు

**జవహర్‌నగర్ ,ఏప్రిల్ 20, ప్రభాతవార్త:** పేద ప్రజల పెన్నిధి ముఖ్యమంత్రి కేసీఆర్ అని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ 21 డివిజన్ కార్పొరేటర్ ప్రేమల శ్రీనివాస్ అన్నారు. ప్రబుత్వం 58 జీవో ద్వారా మంజూరైన 350 ఇండ్ల పట్టాలను గురువారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రబుత్వ భూములు కట్టుకున్న ఇండ్లకు 58 జీవో ద్వారా చట్టబద్ధంగా హక్కును కల్పించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కు దక్కుతుందని అన్నారు. బి.ఆర్.ఎస్ పార్టీ పేదల ప్రబుత్వమని, వారి వెన్నంటి ఉండి అభివృద్ధికి తెలిపారు. ఎన్నో ఏళ్లుగా పరిష్కారం గాని సమస్యను ముఖ్యమంత్రి పరిష్కరించారని తెలుపుతూ లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ విశ్వనాథ్ , బిఆర్ఎస్ నాయకులు సింగన్న బాలరాజ్, జక్కుల భాస్కర్, నగేష్, చందు, కృష్ణ, గణేష్, వాహబ్, ఆనందాస్ ప్రకాష్, రుక్ముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి : విసీ రవిందర్

**అడ్డగుట్ట, ఏప్రిల్ 20 ప్రభాతవార్త:** విద్యార్థులు అన్నిరంగాల్లో అభివృద్ధి చెందేందుకు ఉస్మానియా యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ డి.రవిందర్ యాదవ్ పిలుపునిచ్చారు. గురువారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని విజ్ఞాన్ జ్యోతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల వార్షికోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. విజ్ఞాన్ జ్యోతి కళాశాలకు తమకు ప్రత్యేక అనుబంధం ఉందన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ దేశంలోనే అతి పెద్ద యూనివర్సిటీగా అవతరించిందన్నారు. ఉస్మానియా యూనివర్సిటీలో చదువుతున్న విద్యార్థులకు విలువలతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన్ జ్యోతి విద్యా సంస్థల కార్యదర్శి శేషగిరి రావ్, చైర్మన్ రాజశేఖర్, డైరెక్టర్ డాక్టర్ విజయప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.అరుణ,ప్రభా,వెంటక్‌రావ్,దుర్గప్రసాద్ సత్య, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న టిఆర్ఎస్ నేత రాజశేఖర్‌రెడ్డి తదితరులు

### రంజాన్ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి

**తిరుమలగిరి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త:** కులమతాలకు అతీతంగా రంజాన్ పండుగను జరుపుకునే ఆనవాయితీ ఉందని బిఆర్ఎస్ మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి, కంటోన్మెంట్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. కంటోన్మెంట్ బోర్డు 7వ వార్డు పరిధి తిరుమలగిరి విలేజ్‌లోని ఈ క్యూబాలో మాజీ బోర్డు సభ్యురాలు ప్యారసాని శ్యామ్‌కుమార్‌ల ఆధ్వర్యంలో ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ కంటోన్మెంట్, మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి మర్రి రాజశేఖర్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ రంజాన్ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు ప్యారసాని గౌరిశంకర్, జక్కుల మహేశ్వర్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు ముప్పిడి మధుకర్, 7వ వార్డు ఎస్సీ సెల్ అధ్యక్షులు విశ్వనాథ్, ఉపాధ్యక్షులు యశ్వంత్ కుమార్, శ్యామన్న యువసేన, ముస్లింలు పాల్గొన్నారు.

### సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా : భాగ్యశ్రీ

**తిరుమలగిరి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త:** తాగునీటి సమస్య పరిష్కారానికి సత్వర మార్గం చూపిస్తానని కంటోన్మెంట్ బోర్డు మాజీ సభ్యురాలు ప్యారసాని భాగ్యశ్రీశ్యామ్‌కుమార్ అన్నారు. గురువారం కంటోన్మెంట్ బోర్డు 7వ వార్డు పరిధి ఎస్‌వి కాలనీలో, గన్‌డ్రాక్ కాలనీలలో పనిచేయని పవర్‌బోర్‌కు మరమ్మతులు చేపట్టాలని మాజీ బోర్డు సభ్యురాలుకు కాలనీ వాసులు విన్నవించారు. వెంటనే స్పందించిన మాజీ బోర్డు సభ్యురాలు ప్యారసాని భాగ్యశ్రీ శ్యామ్‌కుమార్‌లు కంటోన్మెంట్ బోర్డు అధికారులకు నీటి సమస్యపై సమాచారం అందించారు. కంటోన్మెంట్ సిబ్బంది పవర్‌బోర్‌లో ఉన్న పాడైపోయిన మోటార్‌ను తొలగించి నూతన మోటార్‌ను బిగించి నీటి సమస్యకు పరిష్కారం చూపారు. ఈ సందర్భంగా మాజీ బోర్డు సభ్యురాలు భాగ్యశ్రీ శ్యామ్‌కుమార్‌లు మాట్లాడుతూ వేసవిని పరిగణలోకి తీసుకొని పాడైపోయిన పవర్‌బోర్‌లకు వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని బోర్డు అధికారులకు విజ్ఞప్తి చేశారు. కాలనీలో నెలకొన్న సమస్యలను సంబంధిత బోర్డు అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కార మార్గం చూపుతామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌పి కాలనీ వాసులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాజా రెడ్డి, సుదర్శన్ రెడ్డి, జార్జీ, డేవిడ్, వెంకట్, గన్‌డ్రాక్ కాలనీ వాసులు అశోక్, రమేశ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

### తాగునీరు, రోడ్డు సమస్యలు పరిష్కరించాలి

సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

**నార్సింగి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :** బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ 18వ వార్డుపరిధిల

## 25న మహేశ్వరం నియోజకవర్గ స్థాయి బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం

**సరూర్‌నగర్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త:** ఈ నెల 25వ తేదీ మంగళవారం ఉదయం మహేశ్వరం నియోజకవర్గ స్థాయి బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం జరుగుతుందని నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శులు మురుకుంట్ల అరవింద్ శర్మ, బేర బాలకిషన్‌లు తెలిపారు. గురువారం జిల్లెలగూడ ఆర్‌సిఐ రోడ్డులోని మంత్రి క్యాంపు కార్యాలయంలో పార్టీ ముఖ్య నాయకులతో సమావేశమైన వారు మాట్లాడుతూ పహాడీషరీఫ్ నుండి ఆర్‌సిఐ రోడ్డులోని ఇండియన్ ఆయిల్ ఫిల్లింగ్ స్టేషన్ సమీపంలో సమ్మేళనం నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యే ఈ సమాశానికి నియోజకవర్గవ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో లక్ష్మీనరి ్సంహారెడ్డి, నిమ్మల నరేందర్‌గౌడ్, అంజయ్యగౌడ్, రామిడి రాంరెడ్డి, అర్కల కామేష్‌రెడ్డి, సిల్వేరి సాంబశివ, అంబయ్యయాదవ్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఎంప్లాయిస్ గోడ పత్రిక ఆవిష్కరణ

**తుర్కయంజాల్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త:** తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్, ఉద్యోగుల సమస్యలసాధనకై ఈ నెల 25వతేదీన ఏర్పాటు చేసిన సమ్మెకు సంబంధించి తుర్కయంజాల్‌మున్సిపాలిటీ మన్నెగూడపరిధిలో విద్యుత్ ఎంప్లాయిస్ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కార్మికులు, సర్కిల్ ప్రెసిడెంట్ కె.శివారెడ్డి మాట్లాడుతూ ఆర్టిజన్ కార్మికులకు స్టాండింగ్ ఆర్డర్స్ రద్దు చేస్తూ ఎగ్జిస్టింగ్ (ఎపిఎస్ఇబి) సర్వీస్ రూల్స్ అమలు, ఆర్టిజన్ కార్మికులను విద్యార్హతలనుబట్టి అన్వర్షన్, ఆర్టిజన్ కార్మికులకు రూరల్ పర్సనల్ పే బేసిక్‌లో కలుపుతూ 50శాతం. పిఆర్సి అమలు, నూతనంగా నియమించబడిన ఉద్యోగులకు 35 శాతం పిఆర్సి (జెన్‌కో, ట్రాన్స్‌కో, ఎన్‌పిడిసిఎల్)లో ఐడి నెంబర్ కలిగి ఉన్న కార్మికులందరినీ ఆర్టిజన్‌గా గుర్తించాలి. (ఎన్‌పిడిసిఎల్)లో పనిచేస్తున్న ఆన్ మెన్ కార్మికులను ఆర్టిజన్‌గా సమ్మె నోటీసులో ఇచ్చిన మిగిలిన సమస్యలను పరిష్కరించాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ పి.రాజు, డివిజన్ సెక్రెటరీ మేకల ప్రవీణ్, జి.శ్రీకాంత్, పి.యాదగిరి, డి.దేవేందర్, శివకుమార్, రమేష్, శ్రీను, రాము, తదితరులు పాల్గొన్నారు.

## సేవాదళ్ అధ్యక్షుడిగా అశోక్‌రెడ్డి నియామకం

**హయత్‌నగర్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ కమిటీ అధ్యక్షుడిగా కె.అశోక్‌రెడ్డిని నియమించారు. ఈ మేరకు గురువారం టీపీసీసీ ఉపాధ్యక్షుడు, ఇబ్రహీంపట్నం నాయకులు మల్‌రెడ్డి రంగారెడ్డి నియామక పత్రాన్ని అశోక్‌రెడ్డికి అందించారు. ఈ సందర్భంగా మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ... బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజావ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతోందని, క్షేత్రస్థాయిలో ప్రజలకు ప్రభుత్వ చర్యలను వివరించి రానున్న ఎనికల్లో ప్రభుత్వాన్ని గద్దె దింపేందుకు కృషిచేయాలని సూచించారు. అశోక్‌రెడ్డి మాట్లాడుతూ... తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నెరవేర్చి పార్టీ అభివృద్ధికి కృషిచేస్తానన్నారు. కార్యక్రమంలో పార్టీ మున్సిపాలిటీ కమిటీ అధ్యక్షుడు కొత్తపల్లి జైపాల్‌రెడ్డి, మున్సిపాలిటీ ఫ్లోర్‌లీడర్ పసుల రాజేందర్‌ముదిరాజ్, కౌన్సిలర్లు గ్యారాల శ్రీనివాస్, పండుగుల జయశ్రీరాజు, నాయకులు మజ్జిగ లక్ష్మారెడ్డి, పోరెడ్డి మధుసూదన్‌రెడ్డి, బాబు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే కృషి : కార్పొరేటర్ శ్రావణ్

**నేరెడ్‌మెట్ ఏప్రిల్ 20 ప్రభాతవార్త:** ప్రజా సమస్యలను పరిష్కరించడమే తన కర్తవ్యమని 140 డివిజన్ కార్పొరేటర్ శ్రావణ్ పేర్కొన్నారు. గురువారం డివిజన్ పరిధిలోని బలరాం నగర్‌లో స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలసి పర్యటించారు. అనంతరం కాలనీలో ప్రజలు ఎదుర్కుంటున్న నేరుగా అయనకు తెలియజేసారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరించడమే తన లక్ష్యమని తన దృష్టికి వచ్చిన సమస్యలను త్వరితగతిన పరిష్కారిస్తామన్నారు. వెంటనే సంబంధిత అధికారులతో చర్చించి సమస్యలపరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు నోయెల్, గోపాల్ సింగ్, సూరజ్‌సింగ్, రామ్‌లకన్, క్రాంతి, నాగరాజు, సతీష్, ఎస్.పి.రాజ్, మంజు తదితరులు పాల్గొన్నారు.

## సీసీరోడ్డు పనుల పరిశీలన : కార్పొరేటర్ మీనా

**నేరెడ్‌మెట్ ఏప్రిల్ 20 ప్రభాతవార్త:** సీసీరోడ్డు నిర్మాణ పనులను నాణ్యమైన వస్తువులతో వినియోగించాలని నేర్‌మెట్ డివిజన్ కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం డివిజన్‌పరిధిలోని మధురానగర్ రోడ్ నెంబర్ 8లో చేపడుతున్న సీసీరోడ్డు నిర్మాణ పనులను ఆమె స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలసి పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, నాణ్యమైన వస్తువులను వినియోగించి రోడ్డు పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను అదేశించారు. పనుల్లో ఎటువంటి జాప్యం జరిగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఉపేందర్‌రెడ్డి, చెన్నారెడ్డి, శివ, శ్రీనివాస్‌రెడ్డి, మహేష్, నారాయణ, నర్సింహ్మ తదితరులు పాల్గొన్నారు.

## మౌళిక సదుపాయల కల్పనకు అధిక ప్రాధాన్యత: కార్పొరేటర్ అరుణ

ఎఇతో కలిసి కాలనీలో పర్యటిస్తున్న కార్పొరేటర్ అరుణ

**సైదాబాద్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త:** సైదాబాద్ డివిజన్‌లో మౌళిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యతను ఇస్తున్నామని కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి అన్నారు. డివిజన్‌లోని శంకేశ్వర్ బజార్‌లో ఎఇ రాజుతో కలిసి వీది దీపాలను పరిశీలించిన అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ పనిచేయని వీది దీపాలకు వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని, అవసరమైన చోట నూతనంగా వీది దీపాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానికులు పాల్గొన్నారు.

## ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షుడిగా సత్యనారాయణ

**సైదాబాద్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లా బిజెపి ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షుడిగా నల్లాల సత్యనారాయణ నియామకం అయ్యారు. ఈ సందర్భంగా చైతన్యపురి డివిజన్ కార్పొరేటర్ రంగా నర్సింహగుప్త, డివిజన్ బిజెపి అధ్యక్షులు గంగనబోయిన వినోద్‌కుమార్‌యాదవ్ ఆధ్వర్యంలో నల్లాల సత్యనారాయణకు రంగారెడ్డి జిల్లా అర్బన్ ఎస్సీ మోర్చా ఉపాధ్యక్ష బాధ్యతలను సత్యనారాయణకు అప్పగించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బాణాల ప్రవీణ్‌కుమార్, మల్కాజ్‌గిరి పార్లమెంట్ కన్వీనర్ ఎస్సీ మోర్చా కృష్ణప్రకాష్, స్లంసెల్ స్టేట్ కన్వీనర్ హరిబాబు పాల్గొన్నారు.

## ఎస్ఆర్ఎల్ కాలనీలో ఉచిత వైద్య శిబిరం

**ఎల్.బి.నగర్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :** కొత్తపేట డివిజన్ ఎస్ఆర్ఎల్ కాలనీలో రెండు రోజులపాటు ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షకార్యదర్శులు సుధాకర్, శ్రీనివాసరావులు తెలిపారు. కేర్ ఆస్పత్రి, స్మార్ట్ విజన్ వారి సౌజన్యంతో శని, ఆదివారం రెండు రోజులపాటు ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని తెలిపారు. రక్త, బిపి, ఈసీజీ, చెక్కరవ్యాధి, దంతా, హృదయరోగ, ఊపిరితిత్తులు, కంటి, కీళ్లనొప్పులు తదితర వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని కాలనీ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## రైతుల సంక్షేమం పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఏది?

**సైదాబాద్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త:** రైతుల సంక్షేమం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని ఓబిసి మోర్చా రాష్ట్ర మీడియా ఇంఛార్జి లింగాల హరిగౌడ్ అన్నారు. పంట కోతలు ప్రారంభమవుతున్నా ఇంకా కోనుగోలు కేంద్రాలను ప్రారంభించకపోవడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనంగా నిలుస్తుందని ఆయన విమర్శించారు. మక్కపంటకు మద్దతు ధర లేకపోవడంతో ఆ పంటను వేసిన రైతులు దిక్కు తోచని పరిస్థితిలో ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

## నీరు కలుషితమవుతున్న పట్టించుకోరా : పవన్

సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ పవన్‌కుమార్

**ఎల్.బి.నగర్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :** మంచినీటిలో డ్రైనేజీనీరు కలిసి నీరు కలుషితమవుతున్న పట్టించుకోరాలని కొత్తపేటడివిజన్ కార్పొరేటర్ నాయకోటి పవన్‌కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కొత్తపేట డివిజన్ భరత్‌నగర్ ఫేస్2 బస్తీలో గురువారం కార్పొరేటర్ పర్యటించి సమస్యలను పరిశీలించారు. గత 15 రోజులుగా డ్రైనేజ్ నీళ్లు త్రాగునీటిలో కలుస్తున్నాయని, త్రాగునీటిలో పెద్ద పురుగులు వస్తున్నాయని కార్పొరేటర్ దృష్టికి తీసుకువెళ్లారు. నీళ్ల వాడటం వల్ల అరోగ్యం దెబ్బతిని ఆసుపత్రి పాలవుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని బస్తీవాసులు కార్పొరేటర్ వద్ద మొరపెట్టుకున్నారు. అందుకు స్పందించిన కార్పొరేటర్ నీళ్ల ట్యాంకులను పరిశీలించి, సంబంధిత అధికారులను ఫోన్ చేసి వెంటనే మంచినీరు కలుషితం కాకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని, డ్రైనేజీనీరు త్రాగునీటిలో కలవకుండా వెంటనే మరమ్మత్తులు చేయించాలని కోరారు. బస్తీలో ఏ సమస్య వచ్చినా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బస్తీ అధ్యక్షులు కొర్లపల్లి స్వామి, అంబల మల్లేష్, ఆకుల వెంకటేష్, అఖిల్ పాల్గొన్నారు.

## టౌన్ ప్లానింగ్ ఏసీపీపై చర్యలు తీసుకోవాలని వినతి : సుధాకర్ మాదిగ

**ఎల్.బి.నగర్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :** అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న టౌన్ ప్లానింగ్ ఏసీపీపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ మాదిగ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఎల్బీనగర్ జోన్ జోనల్ కమిషనర్ పంకజకు లిఖిత పూర్వక వినతి పత్రాన్ని అందజేసి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. టౌన్ ప్లానింగ్ విభాగంలో పేదలకు ఒక న్యాయం పెద్దలకు ఒకన్యాయం అనే విధంగా అధికారులు వ్యవహరిస్తున్నారని సుధాకర్ తెలిపారు. ముఖ్యంగా సరూర్‌నగర్ సర్కిల్ పరిధిలో ఏసిపి దేవేందర్ అక్రమ నిర్మాణదారులకు కొమ్ముకాస్తున్నాడని ఆరోపించారు. దేవేందర్ అక్రమ నిర్మాణదారులకు కొమ్ము కాస్తూ సొమ్ములు చేసుకుంటున్నాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. అక్రమ నిర్మాణాలకు సంబంధించి ఎన్ని ఫిర్యాదులు చేసిన ఎటువంటి చర్యలకు పాల్పడక పోగా వారి వద్ద నుంచి పెద్ద మొత్తంలో వసూళ్లకు పాల్పడుతున్నాడని ఆరోపించారు. దేవేందర్ పై ఇప్పటికే అనేక అవినీతి ఆరోపణలు వచ్చాయని తెలిపారు. ఏసీపీపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## అగ్నిప్రమాదాల నివారణకు తగిన చర్యలు : ఫైర్ ఆఫీసర్ ముస్తాఫ

అమర జవాన్లకు శ్రద్ధాంజలి ఘటిస్తున్న ఫైర్ ఆఫీసర్ ముస్తాఫ, సిబ్బంది

**మలక్‌పేట, ఏప్రిల్ 20 ప్రభాతవార్త:** అగ్నిమాపక శాఖ యంత్రాంగం నిరంతరం అప్రమత ంగా ఉండి అగ్ని ప్రమాదాల నివారణకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు మలక్‌పేట ఫైర్ ఆఫీసర్ ముస్తాఫ పేర్కొన్నారు. అగ్ని మాపక వారోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని ఆయన ఆధ్వర్యంలో నిర్వహించి విధి నర్వహణలో అమరులైన జవాన్లకు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్నిమాపక వారోత్సవాలను ఈ నెల 14వ తేదీనుండి 19వ తేదీవరకు నిర్వహించి పలు అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని తెలిపారు. విద్యాసంస్థలు, పెట్రోల్‌పంపులు, సినిమా థియేటర్లు, రైల్వే స్టేషన్, షాపింగ్ మాల్స్, హోటళ్లు, పలు కాలనీలలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందన్నారు. అగ్ని ప్రమాదాలకు సంబంధించి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజల్లో చైతన్యం వస్తేనే అగ్ని ప్రమాదాలు సంభవించినపుడు ఆస్తి, ప్రాణ నష్టం జరుగకుండా కాపాడవచ్చని ఫైర్ అధికారి ముస్తాఫ తెలిపారు. ఫైర్ నిబంధనలపై విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ప్రజలు ఫైర్ నిబంధనలను పాటించాలని అగ్ని ప్రమాదాలు జరుగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్ఎఫ్ విష్ణుమూర్తి, అంజిరెడ్డి, ఫైర్‌మెన్స్ విజయ్, శ్యాం, గోపాల్‌రెడ్డి, నరేష్,రంగనాథ్, శ్రీనివాస్, హోంగార్డులు రాజునాయక్, సుబ్బారావు, ఆర్టీసి డిఓపి ఎంఎస్‌రెడ్డి, కెఎంఎం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ కార్యకర్తకు ఆర్థిక సహాయం

**మల్కాజిగిరి, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :** గౌతమ్‌నగర్‌డివిజన్ పరిధిలోని సాయినగర్‌లో బిఆర్ఎస్‌కార్యకర్త జిన్నవెంకటేష్ కూరగాయలడబ్బా షార్ట్ సర్క్యూట్‌తో కాలిపోయింది. ఈ విషయాన్ని ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన వెంటనే స్పందించి 25 వేల రూపాయల చెక్కును కార్పొరేటర్ మేకల సునీత రామూయాదవ్ చేతుల మీదుగా బాధితుడికి అందజేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేకల రామూయాదవ్, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదల పెన్నిధి సిఎం కేసీఆర్: ప్రేమల శ్రీనివాస్

**జవహర్ నగర్ ,ఏప్రిల్ 20, ప్రభాతవార్త:** పేద ప్రజల పెన్నిధి ముఖ్యమంత్రి కేసీఆర్ అని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ 21 డివిజన్ కార్పొరేటర్ ప్రేమల శ్రీనివాస్ అన్నారు. ప్రబుత్వం 58 జీవో ద్వారా మంజూరైన 350 ఇండ్ల పట్టాలను గురువారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రబుత్వ భూములు కట్టుకున్న ఇండ్లకు 58 జీవో ద్వారా చట్టబద్ధంగా హక్కును కల్పించిన ఘనత సిఎం కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ విశ్వనాథ్ , బిఆర్ఎస్ నాయకులు సింగన్న బాలరాజ్, జక్కుల భాస్కర్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నాగార్జున కాన్వకేషన్ డే

చిన్నారులతో పాఠశాల ఉపాధ్యాయులు

**సైదాబాద్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త:** చంపాపేట డివిజన్ గాయత్రినగర్‌లోని నాగార్జున మాంటిస్సోరి ఐఐటి కాన్సెప్ట్ స్కూల్‌లో గురువారం మాంటిస్సోరి విద్యార్థులకు కాన్వకేషన్ డేను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కట్టా రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడం ద్వారా చిన్నారుల మానసిక, వ్యక్తిత్వ వికాసానికి కృషి చేస్తున్నామని అన్నారు. థీమ్‌బేస్ బోధన ద్వారా విద్యార్థులు విషయాల ను తేలికగా అర్థం చేసుకుంటారని అన్నారు. వేసవి సెలవుల్లో తల్లిదండ్రులు తమ పిల్లలతో ఎక్కువ సమయం గడపాలని ఆయన సూచించారు. ఈ కార్య క్రమంలో ఇంఛార్జిలు మాధురి, సరిత, రూప, శ్యామ్ సుందర్, ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

## కమీషన్‌ల కోసమే నాలా పనులా?: సామ

**సైదాబాద్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త:** వందల కోట్ల రూపాయలతో బాక్స్ డ్రెయిన్ పనులు చేపడుతున్నామని చెబుతున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, పనుల్లో జాప్యం ఎందుకు జరుగుతుందో చెప్పాలని రంగారెడ్డి అర్బన్ జిల్లా బిజెపి అధ్యక్షుడు సామ రంగారెడ్డి అన్నారు. గ్రీన్‌పార్క్‌కాలనీలో బాక్ ్సడ్రెయిన్ పనులు, స్థానిక సమస్యలు పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ నాలా నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించడం లేదని, చిన్నపాటి వర్షానికే నాలా కూలిపోయే ప్రమాదం ఉందన్నారు. నాలా పనులు కమీషన్‌ల కోసమే జరుగుతున్నట్లుగా స్పష్టమవుతుందని ఆయన ఆరోపించారు. మల్టిపర్పస్ ఫంక్షన్‌హాల్, మోడల్ మార్కెట్‌కోసం కేటాయించిన ప్రభుత్వ భూమి కబ్జాకు గురవుతున్నా ఎమ్మెల్యే ఎందుకు స్పందించడం లేదని ఆయన ప్రశ్ ్నించారు. కాలనీవాసులతో కలిసి ప్రభుత్వ స్థలాన్ని బిజెపి కాపాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్‌రెడ్డి, రాజేష్‌గౌడ్, హరికృష్ణ, విజయ్ భాస్కర్, కృష్ణంరాజు, రవి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి అష్టలక్ష్మి బ్రహ్మోత్సవాలు బ్రహ్మోత్సవాలకు ముస్తాబైన దేవాలయం

**ఎల్.బి.నగర్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :** ఆర్కేపురం డివిజన్ వాసవికాలనీలోని శ్రీఅష్టలక్ష్మి దేవాలయం బ్రహ్మోత్సవాల కోసం దేవాలయం ముస్తాబయింది. అష్టలక్ష్మి 27వ బ్రహ్మోత్సవాల వేడుకలను వైభవోపేతంగా నిర్వహించేందుకు ఆలయకమిటీ గత వారంరోజులుగా ఏర్పాట్లను ముమ్మరం చేసింది. ఆలయాన్ని అందంగా ముస్తాబు చేసి పెద్దఎత్తున పందిర్లు వేశారు. దేవాలయాన్ని దేదీప్యమానంగా తీర్చిదిద్దారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ అవసరమైన మౌలిక వసతులు ఏర్పాటు చేయడంలో నిమగ్నమైంది. భక్తులకు ప్రతిరోజు ప్రసాదాలు, అన్నప్రసాదం, మజ్జిగ, మంచినీరు అందించే విధంగా ఏర్పాటు చేశారు. గత 26సంవత్సరాలుగా దేవాలయంలో బ్రహ్మోత్సవాల నిర్వహణ అత్యద్భుతంగా నిర్వహిస్తున్నారు. అయితే ఈ సంవత్సరం 27వ బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ఉదయం, సాయంత్రం రెండుపూటలా రథోత్సవాన్ని నిర్వహించడం ప్రత్యేకతను సంతరించుకుంటుంది. రథోత్సవ కార్యక్రమానికి ప్రత్యేకంగా కేరళ నుంచి కళాకారులను రప్పించి వారి ఆటపాటలతో, భక్తిశ్రద్ధలతో రథోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఆలయ నిర్వాహకులు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. ఏడు రోజులపాటు నిర్వహించే బ్రహ్మోత్సవాల కార్యక్రమాలను తిలకించేందుకు సుమారు 1.50 లక్ష మంది భక్తులు హాజరుకానున్నట్లు దేవాలయం ప్రతినిధులు అంచనా వేస్తున్నారు. బ్రహ్మోత్సవాలలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని దేవాలయ కమిటీ విజ్ఞప్తి చేస్తుంది.

## నిరుపేదలకు నిత్యావసర వస్తువుల పంపిణీ

నిత్యావసర వస్తువులను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ శాంతిశేఖర్, నసీంబాను

**నాచారం, ఏప్రిల్ 20 ప్రభాతవార్త:** నిరుపే పేదలకు పలురకాలుగా చేయూత నిస్తున్న న్యూలైఫ్ ఫౌండేషన్ అండ్ చారిటబుల్, సోషల్ ఆర్గనైజేషన్ సేవలు ఎంతో గొప్పవని నాచారం కార్పొరేటర్ శాంతిసాయిజన్ శేఖర్ కొనియాడారు. నాచారంలోని న్యూలైఫ్ ఫౌండేషన్ అండ్ చారిటబుల్, సోషల్ ఆర్గనైజేషన్ సంస్థ ఫౌండర్ ప్రెసిడెంట్ ఎండి నసీంబాను ఆధ్వర్యంలో నాచారం మున్సిపల్ ప్లేగ్రౌండ్‌లో రంజాన్ పండుగను పురస్కరించుకొని నిత్యావసర వస్తువుల కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శాంతిశేఖర్ మాట్లాడుతూ నిస్సాహాయ స్థితిలో ఉన్న వారిని ఆదుకోవడం ఎంతో గొప్ప విషయం అన్నారు. ఇదే తరహాలో పేదలను ఆదుకునేందుకు స్వచ్ఛందస్థలు, ధనికులు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు.అనంతరం సంస్థ అధ్యక్షురాలు నసీం బాను మాట్లాడుతూ తాము కులమతాలకు అతీతంగా ఇప్పటి వరకు 500 లకు పైగా కిట్లను పంపిణీ చేశామని, పేదవారికి పట్టెడు అన్నం పెట్టడంలోనే పరమార్థం ఉంటుందని తాము బావిస్తామని చెప్పారు. ఆభాగ్యులకు తాము అండగా ఉండేందుకు ఇంకా సేమాకార్యక్రమాలను విస్తృతపరుస్తామని చెప్పారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నసీంబానును శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాచారం ఎస్సై సారంగపాణి, ఉపాధ్యక్షురాలు నస్రీన్, నాయకులు కట్టబుచ్చన్నగౌడ్, శ్రీరాం సత్యనారాయణ, కొరపాక అంజన్న, ఐద్వా కార్యదర్శి వినోదా, సఫియా సుల్తానా పాల్గొన్నారు.

## డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి

రోడ్డుపై నిలిచిన మురుగునీటిని పరిశీలిస్తున్న కార్పొరేటర్ నవజీవన్‌రెడ్డి

**హయత్‌నగర్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త:** సరైన మరమ్మతులు చేయించి డ్రైనేజీ సమస్యకు శాశ్వతపరిష్కారం చూపాలని హయత్‌నగర్ కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన డివిజన్ పరిధిలోని పద్మావతి కాలనీలో పర్యటించి సమస్యలను తెలుసుకున్నారు. కాలనీలో అస్తవ్యస్త డ్రైనేజీ వ్యవస్థ కారణంగా మ్యాన్ హోళ్ల నుంచి మురుగునీరు పొంగిపొర్లుతోందన్నారు. దీనికి తోడు సరైన లెవెల్స్ చూడకుండా సీసీరోడ్డు వేయడంతో మురుగునీరు రోడ్డుపై నిలిచి పాదచారులు, వాహనదారులకు ఇబ్బందిగా మారుతోందన్నారు. మురుగునీటి కారణంగా దోమలు ఎక్కువగా వృద్ధి చెందుతున్నాయని, దుర్గంధం వ్యాపిస్తోందన్నారు. పక్కనే దేవాలయం ఉండడంతో అక్కడికి వచ్చే భక్తులు సైతం ఇబ్బంది పడుతున్నారని వివరించారు. దీనిపై కార్పొరేటర్ స్పందిస్తూ... వెంటనే సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులకు సూచించారు. అనంతరం రాఘవేంద్రకాలనీలో వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి సమస్యలను తెలుసుకున్నారు. గతంలో ఏర్పాటు చేసిన భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ ప్రస్తుత జనాభాకు సరిపోవడం లేదని కాలనీవాసులు తెలిపారు. ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకుని సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని కార్పొరేటర్ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు నర్సయ్య, కైలాస్‌నాథ్, రవీందర్‌రెడ్డి, వెంకటేష్‌గౌడ్, చిన్న, నరహరి పాల్గొన్నారు.

## కారుణ్యసింధులో ఉచిత శిక్షణ శిబిరం

**సైదాబాద్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త:** ఐఎస్ సదన్ డివిజన్ కృష్ణానగర్‌లోని కారుణ్య సింధు ఆశ్రమంలో ఈ నెల 25వ తేదీ నుండి బాల బాలికలకు ఉచిత శిక్షణా శిబిరం నిర్వహిస్తున్నట్లు కార్యదర్శి పుప్పాల వెంకటేశ్వరరావు తెలిపారు. శిక్షణా శిబిరంలో 6వ తరగతి నుంచి 10వ తరగతి విద్యార్థులకు విద్యతో పాటు నైతిక విలువలు, ఆధ్యాత్మిక విషయాలు, దేశభక్తి, నీతి, నిజాయితీ, ప్రేమ, స్నేహం, తల్లిదండ్రులు, గురువుల పట్ల గౌరవం, పరోపకారం తదితర విషయాల గురించి విద్యార్థులకు తెలియజేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఆసక్తిగల విద్యార్థులు తమ ఆశ్రమంలో నమోదు చేసుకోవాలలని ఆయన సూచించారు.

## సమస్యలు పరిష్కరించి ఇబ్బందులు తొలగించండి

**ఎల్.బి.నగర్, ఏప్రిల్ 20 ప్రభాతవార్త :** డివిజన్ పరిధిలో పేరుకుపోయిన సమస్యలను పరిశీలించి వెంటనే పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని చైతన్యపురి డివిజన్ కార్పొరేటర్ రంగా నరసింహగుప్తా తెలిపారు. చైతన్యపురి కాలనీలో గురువారం కార్పొరేటర్ ఆధ్వర్యంలో జిహెచ్ఎంసి, ఇంటెన్సివ్ శానిటేషన్,ఆర్‌డబ్ల్యూఏ ఇంట్రాక్టన్ ప్రోగ్రాం కాలనీ వెల్ఫేర్, కాలనీ వాసులతో కలిసి సమస్యలను చర్చించారు. త్వరలోనే సమస్యలను పరిష్కరించేవిధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు పార్వతి, మహేందర్‌రెడ్డి, కృష్ణమూర్తి, జయశ్రీనివాస్, కోటి రెడ్డి, శ్రీనివాస్, సత్యం, బీజేపీ నాయకులు వినోద్‌యాదవ్, వెంకన్న, పెర